


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 07-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 50 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కాంగ్రెస్-జేడీఎస్ కూటమి

# జయకేతనం

నాలుగింటిలో గెలుపు..

కాంగ్రెస్ అభ్యర్థి ఉగ్రప్ప ఘన విజయం

ఒకే స్థానానికి పరిమితమైన భాజపా

బెంగళూరు: సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ భారతీయ జనతాపార్టీ (భాజపా)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కర్ణాటక ఉప ఎన్నికల్లో భాజపా ఘోర పరాభవం చవిచూసింది. 3 లోక్‌సభ స్థానాలు, 2 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరగగా.. వీటిలో కేవలం ఒకే ఒక్క స్థానంలో మాత్రమే భాజపా విజయం సాధించింది. మిగతా నాలుగు చోట్ల అధికార కాంగ్రెస్-జేడీఎస్ కూటమి జయకేతనం ఎగురవేసింది. బళ్లారి, శివమొగ్గ, మాండ్య లోక్‌సభ స్థానాల్లో సిట్టింగ్ ఎంపీలు రాజీనామా చేయడం, రామనగర శాసనసభ స్థానాన్ని సీఎం కుమారస్వామి వదులుకోవడం, జమఖండీ అసెంబ్లీ తరువాయి 2లో..



### కడపలో ఉక్కు పరిశ్రమకు

# కేబినెట్ పచ్చజెండా

- వివిధ అభివృద్ధి పథకాలకు కేబినెట్ ఆమోదం
- ప్రైవేటు సంస్థలతో కలిసి ప్రభుత్వ జాయింట్ వెంచర్
- విశాఖలో 42.55 కిలోమీటర్ల మేర మెట్రోరైలు ప్రాజెక్టు ఏర్పాటు
- విశాఖ ల్యాండ్ పూలింగ్ విధానంలో మార్పులు చేర్పులకు ఆమోదం
- రామాయపట్నం పోర్టు ఏర్పాటుపై కీలక చర్చ
- రాష్ట్ర వ్యాప్తంగా 366 అన్న క్యాంటిన్లు ఏర్పాటుకు చర్యలు



వార్త 7వ పేజీలో..




### సాక్ష్యం చూపిస్తున్నా..

# మీరేమంటారు

- మా పార్టీని అప్రతిష్టపాలు చేయొద్దు
- జనసేనాని పవన్ కల్యాణ్



హైదరాబాద్: శ్రీకాకుళం జిల్లాలో పెను విధ్వంసం సృష్టించిన తిత్లీ తుపానుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేంద్రానికి లేఖ అయినా రాశారా? అని సీఎం చంద్రబాబు చేసిన విమర్శలపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ప్రధానికి రాసిన లేఖను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. సీఎం గారూ.. తిత్లీ బాధితులను ఆదుకోవాలని నేను ప్రధానికి లేఖ కూడా తరువాయి 2లో..






# వార్డు దర్శిని ప్రజా సంక్షేమాభివృద్ధికే: ఎమ్మెల్యే గీత



విజయనగరం : ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మంగళవారం 21వ వార్డు ధర్మపురిలో సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు వుంటే వాటిని తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు వార్డుదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ నాలుగేళ్లలోనే 98 శాతం మేనిఫెస్టో హామీలను అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా మున్ముందు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రక అవసరమన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు పేద ప్రజలకు ఇచ్చే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడంతో పాటు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డు దర్శిని కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు వెంకటనర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్.ఎం.రాజు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, 29వ వార్డు కౌన్సిలర్ కోంద్రు శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ఎం.భాషా, పట్టణపార్టీ ఉపాధ్యక్షుడు తోలాపి మోహనరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండువ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వడ్డ పోలమాంబ ఉత్సవాలు



విజయనగరం: పట్టణంలోని శాంతినగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ వడ్డ పోలమాంబ పండగ మహొత్సవాలు ఈనెల 9నుండి 11వరకు జరుగుతాయని శ్రీ శబరి రెల్లకుల సంక్షేమ సంఘం, లంకాపట్నం ఉత్సవకమిటీ ప్రతి నిధులు తెలిపారు. 9న పందిరిరాట ఉంటుందని 11 సాయంత్రం నుండి మరిడమ్మతల్లికి పసుపు, కుంకుమలు సమర్పిస్తామన్నారు. 14 అర్ద రాత్రి భక్తులు శాంతి నగర్‌లో గల అమ్మవారి అలయానికి ఊరేగింపుగా వెళ్లి పూజలు జరిపిస్తామన్నారు. డిశంబరు 5న అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, వివిద వేశాలు, సాముగరిడీలు, బాణా సంచాతో జరిగే ఉత్సవానికి భక్తులు విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఏడాది సందర్భంగా

# ప్రత్యేక పూజలు



విశాఖపట్నం : వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి మంగళవారం నాటికి ఏడాది అయిన సందర్భంగా తాటిచెట్ల పాలెం ఎన్‌హెచ్-5 ఆంజజనేయస్వామి గుడిలో 34వ వార్డు అధ్యక్షులు పైడి.రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాలయానికి వంటపాత్రల వితరణ



విజయనగరం: జిల్లా పోలీసుశాఖ ఆర్మ్‌డ్ రిజర్వులో ఎఆర్ఎస్‌ఐగా పనిచేయుచున్న గజపతి ప్రసాదరావు విజయ నగరం పట్టణం కంటోన్మెంటులో గల శ్రీ దేవీ దండు మారమ్మ దేవాలయానికి అవసరమైన వంట పాత్రలను వితరణగా మంగళవారం అందజేసారు. శ్రీ దేవీ దండు మారమ్మ దేవాలయంకు ముఖ్యమైన పర్వ దినాల్లోను, పండుగ రోజుల్లోను ప్రసాదాలు తయారు చేసేందుకు, వంటలు చేసేందుకుగాను బయట నుండి వంట పాత్రలు అద్దెకు తీసుకొని వస్తుండేవారు.

దేవాలయంకు స్వంతంగా వంట పాత్రలుంటే బాగుంటుందనే అభిప్రాయంతో ఎఆర్ఎస్‌ఐ గజపతి ప్రసాదరావు, అతని సతీమణి రమణమ్మలు సుమారు రూ॥ 25 వేలు విలువైన అల్యూమినియం వంట పాత్రలను, స్టీలు పళ్లాలు, గరిటెలు, మూతలను కొనుగోలు చేసి దేవాలయంకు వితరణగా అందజేసారు. ఈ సందర్భంగా శ్రీ దేవీ దండుమారమ్మ దేవాలయం కమిటీ సమన్వయకర్త ఆర్‌ఐ శ్రీహరిరావు, కమిటీ సభ్యులు రాజులకు వంట పాత్రలు మరియు ఇతర వితరణ సామగ్రిని అందజేసారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ శ్రీహరిరావుమరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఎఆర్ఎస్‌ఐ గజపతి ప్రసాదరావును అభినందించారు.

# బీజేపీ యువమోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నగిశెట్టి గంగబాబు



మాకవరపాలెంః భారతీయ జనతా యువ మోర్చా(బిజెవైఎం) రాష్ట్ర కార్యదర్శిగా నగిశెట్టి గంగబాబును నియమించారు. విశాఖజిల్లా మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామంకు చెందిన నగిశెట్టి గంగబాబు భారతీయ జనతా పార్టీ యువ జన విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమింప బడ్డారు. బిజెపిలో సాధారణ కార్య కర్తగా ప్రస్థానం మొదలు పెట్టి బిజెపి మండల పార్టీ కన్వీనర్‌గా, యువమోర్చ జిల్లా కార్యదర్శిగా, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులుగా, మళ్లీ 2వ సారి నూతన ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. తర్వాత విశాఖజిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులుగా సేవలు అందించారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన గంగబాబు గతంలో మాకవరపాలెం మండల యువజన సంఘాల అధ్యక్షుడిగా పని చేశారు. యువమోర్చా జిల్లా అధ్యక్షునిగా అన్ని మండలాల్లో పర్యటన చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. రాష్ట్ర కాపు జేఎసి నేతగా ఉన్నారు. నాకు ఈ పదవి అప్పగించిన యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు నాగోతు రమేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, బిజెపి ఎలక్షన్ కమిటీ చైర్మన్ సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, యువమోర్చ రాష్ట్ర ఇన్‌చార్జ్ రాజసాగి కాశీవిశ్వనాధరాజు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారితోషికాల చెల్లింపు పై సీలింగ్ విధానాన్ని తొలగించాలి



అచ్యుతాపురం : గౌరవేతనం ,పారితోషికాల పెంచుతూ విడుదల చేసిన జీవో నెం 113 లో విదించిన పరిమితులను తొలగించాలని సీఐటీయూ అధ్వర్యంలో మంగళవారం పిహెచ్‌సి వైద్యాధికారిణి ఏ కనకమహలక్ష్మి కి ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు .పారితోషికాల చెల్లింపు పై సీలింగ్ విధానాన్ని పూర్తిగా తొలగించి ఎంత పని చేస్తే అంత పారితోషికం చెల్లించే విధం గా జీవోలో మార్పు తీసుకురావాలి .10 సంవత్సరాలు సీనియార్టీ ఉన్న ఆశ వర్కరు పని నుండి వైదొలిగితే కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న రూ 20 వేలు తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ 20 వేలు చెల్లించాలి .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పంచాయతీలకు 16 ట్రైసైకిళ్లు మంజూరు

రోలుగుంటః మండలానికి స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద 14 పంచాయతీలకు 16 ట్రై సైకిళ్లు తొలి విడతగా మంజూరయ్యా యని ఈఒపిఆర్‌డి లోవరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల కార్యా లయా నికి వచ్చిన వీటిని ఆయా పంచాయతీలకు పంపించినట్లు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## కాంగ్రెస్-జేడీఎస్ కూటమి జయకేతనం

నియోజకవర్గ ఎమ్మెల్యే మృతిచెందడటంతో ఈ స్థానాల్లో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో గత శనివారం ఉపఎన్నికలు నిర్వహించి.. నేడు ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఫలితాల్లో కాంగ్రెస్-జేడీఎస్ కూటమి భారీ విజయం సాధించింది.

సీఎం సతీమణి గెలుపు..

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కుమారస్వామి రామనగర, చెన్నపట్న స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఫలితాల అనంతరం రామనగర స్థానానికి కుమారస్వామి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉపఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జేడీఎస్ తరపున బరిలోకి దిగిన సీఎం కుమారస్వామి సతీమణి అనితా కుమారస్వామి జయభేరీ మోగించారు. సమీప భాజపా అభ్యర్థిపై దాదాపు లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.

బళ్లారి 'హస్త'గతం

ఈ ఎన్నికల్లో భాజపా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించిన బళ్లారి లోక్‌సభ నియోజకవర్గంలోనూ ఆ పార్టీకి ఓటమి తప్పలేదు. నేడు వెలువడిన ఫలితాల్లో బళ్లారిలో భాజపా అభ్యర్థి శాంతపై కాంగ్రెస్ అభ్యర్థి ఉగ్రప్ప భారీ మెజార్టీతో గెలుపొందారు. బళ్లారిలో 2004 నుంచి భాజపానే గెలుస్తూ వస్తోంది. అంతేగాక గాలి జనార్దన్ రెడ్డి సోదరులకు మంచి పట్టున్న నియోజకవర్గం. గత 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ భాజపా నేత బి. శ్రీరాములు బళ్లారిలో విజయం సాధించారు. అయితే ఈ ఏడాది కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన శ్రీరాములు తన లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. ఉపఎన్నికల్లో భాజపా తరఫున శ్రీరాములు సోదరి శాంత బరిలోకి దిగారు. శాంతకు పోటిగా కాంగ్రెస్-జేడీఎస్ కూటమి బలమైన అభ్యర్థిని పోటీలో నిలబెట్టింది. మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అత్యంత సన్నిహితుడైన ఉగ్రప్పను కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దించింది. ఉగ్రప్పకు జేడీఎస్ పార్టీ మద్దతిచ్చింది. తాజాగా వెలువడిన ఫలితాల్లో తొలి రౌండ్ నుంచే ఆధిక్యం ప్రదర్శించిన ఉగ్రప్ప దాదాపు 2లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## సాక్ష్యం చూపిస్తున్నా.. మీరేమంటారు

రాయలేదని మీరు నాపై విమర్శలు చేశారు. ఇదిగో సాక్ష్యం అంటూ ఆ లేఖను జత చేశారు. ఏపీలో అధిక శాతం ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వం వైపే ఉందని, దాన్ని నియంత్రిస్తూ తమ పార్టీని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ మండిపడ్డారు.

# ఏడాది పూర్తి చేసుకున్న సంకల్పయాత్ర కేక్ కట్ చేసిన కన్నబాబు



యలమంచిలి : వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంకల్లయాత్ర ఏడాది ఆయిన సందర్భంగా యలమంచిలి నియోజక వర్గం వైసిపి సమన్వయకర్త ఏడాది పూర్తి ఆయిన సందర్భంగా మంగళవారం కేక్‌కట్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి రాష్టంలో ప్రజా సంకల్పయాత్ర చేయడం ద్వారా అన్నివర్గాల ప్రజలను కలవడమే కాకుండా వారి సమస్యలను అవగాహన చేసుకున్నారని కన్నబాబు అన్నారు. రాష్టంలో 12 జిల్లాలోను పూర్తి చేసి 122 నియోజకవర్గాల్లో సంకల్పయాత్ర విజయవంతంగా సాగిందన్నారు. ఏడాది పాటు దేశంలో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేసిన యువనేత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డికి సంపూర్ణ ఆరోగ్యం, ఆయుషు ఆ భగవంతుడు ఇవ్వాలని, ఈ రాష్ట్రప్రజల అదరాభిమానాలు పొందాలని కన్నబాబురాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు బొదెపు గోవింద, పిన్నంరాజు వాసు, బెజవాడ నాగేశ్వరరావు, గొర్లి నరసింహామూర్తి, దిగుమర్తి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ పార్టీ పెట్టింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదు

- ఢిల్లీ అహంకారానికి, అహంభావానికి వ్యతిరేకంగా
- తెలుగువారి ఆత్మ గౌరవమే చంద్రబాబుకు ముఖ్య ఉద్దేశ్యం



విశాఖపట్నం : స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎన్‌టిఆర్ పార్టీ పెట్టింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదు.. ఢిల్లీ అహంకారానికీ, అహంభావానికీ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ తెలుగుదేశం అని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ తెలిపారు. అప్పుడు ఢిల్లీలో అధికారంలో కాంగ్రెస్ ఉంది, ఇప్పుడు ఆ స్థానంలో బిజెపి ఉంది. నాడు.. నేడు.. ఎప్పుడూ తెలుగువారి సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం. తెలుగువారి ఆత్మగౌరవమే మా నినాదం. అలాగే రాష్ట్ర అభివృద్ధే మా ఆశయం.. దేశ శ్రేయస్సే తెలుగుదేశం ద్యేయం.

రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌తో కలుస్తోంది. ఇందులో తప్పేముంది? కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసిన తరుణంలో ఇది తప్పనిసరి. ఒక తెలుగువాడు ప్రధానమంత్రి అయ్యాడని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నంద్యాల ఎంపీగా పోటీ చేసిన పి.వి.నరసింహారావుపై టిడిపి పోటీ పెట్టకుండా అదికూడా బిజెపికి వ్యతిరేకంగా మద్ధతు తెలిపినవారు ఎన్‌టిఆర్ అని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పేర్కొన్నారు.

# వైయస్‌ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజల మన్ననలు పొందిన జననేత శ్రీ వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం పట్టువదలని అభినవ విక్రమార్కుడిలా రాష్ట్ర ప్రజల కష్టసుఖాలను ఈతిబాధలను తెలుసుకోవడానికి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర నేటికి సంవత్సరం కావస్తున్న సందర్భాంగా వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ వై.యస్.ఆర్.విగ్రహం దగ్గర వై.యస్.ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు ఆధ్వర్యంలో నిరుద్యోగుల పోటీ పరీక్షలు గ్రూప్-1,2,4 మరియు యస్.ఐ., కానిస్టేబుల్, డి.యస్సీ లకు ఉపయోగపడే పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.యస్.ఆర్.సి.పి. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు తైనాల విజయ్‌కుమార్‌గారు, పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ ఎమ్.వి.వి.సత్యనారాయణ, ఆచార్యులు పి.ప్రేమానందం, బైరాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు జరిపిన పథకాలు గురించి చెబుతూ రాజశేఖర్ రెడ్డి ప్రజారంజక పాలనను గుర్తు చేసుకొన్నారు. అటువంటి స్వర్ణయుగం నిరుద్యోగులకు కార్మికలకు, కర్షకులకు మరియు అన్నిరకాల సామాన్య ప్రజలకు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అందించగలరని ముక్తకంఠంతో నినదించారు. అదేవిధంగా ప్రజల యొక్క ప్రాథమిక అవసరాలైనటువంటి విద్యాపరంగా ఫీజురీఎంబర్స్‌మెంట్, వైద్యపరంగా ఆరోగ్యశ్రీ సక్రమంగా అమలు జరగాలంటే ఒక జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే చేయగలరని ప్రజలు విశ్వశిస్తున్నారని అన్నారు. వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ ఒక సంవత్సరం రోజులు పాదయాత్ర చేయటం అద్భుతమని, వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వస్తే అమ్మఒడి పూర్తిస్థాయిలో ఫీజురీఎంబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కావున విద్యార్థి లోకం అంతా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి అండగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.యస్.యు.రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటిరవికుమార్, కళ్యాణ్ మరియు విద్యార్థి నాయకులు రమేష్, జోజి, బాబా, క్రాంతికిరణ్, రంజిత్, పవన్, సాయిక్రిష్ణ, లీలాక్రిష్ణ మరియు అధికసంఖ్యలో విద్యార్థులు మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డి.ఫరూకీ, యస్సీ సెల్ పార్లమెంటరీ అధ్యక్షులు రెయ్యి వెంకటరమణ, మహిళా పార్లమెంట్ అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, బి.సి. సెల్ పార్లమెంటరీ అధ్యక్షుడు రామన్నపాత్రుడు, లీగల్ సెల్ పార్లమెంటరీ అధ్యక్షురాలు శశికళ, సేవాదల్ పార్లమెంటరీ అధ్యక్షురాలు యువశ్రీ మరియు అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి మంగళవారంనాటికి (నవంబర్ 6) ఏడాది పూర్తయిన సందర్భంగా విశాఖ పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రియదర్శిని వృద్ధుల ఆశ్రమంలో వృద్దులకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సనపల చంద్రమౌళి, బర్కత్ ఆలి, రేయి వెంకట రమణ, షేఖ్ బాబ్జీ, పామోటి బాబ్జీ, నంభాల్ల ఈశ్వర రావు, రాధ, వార్డు అధ్యక్షుడు కె.వి.బాబా, కట్టుమూరు సతీష్, జుబేర్, బి.వై.రావు, పి.సునీత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మౌలిక వసతుల కల్పన బాధ్యత ఆసుపత్రి అభివృద్ధి కమిటీదే

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందజేయాల్సిన బాధ్యత వైద్యులదేనని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఆసుపత్రుల అభివృద్ధి సొసైటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనకు ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ నిధులను నియమనిబంధనల అనుగుణంగా ఉపయోగించాలన్నారు. ఆ విధంగా నిర్వహించే పనులకు తాను ఆమోదిస్తానన్నారు. ఆసుపత్రులను సమర్థవంతంగా నిర్వహించే అవసరమైన మానవ వనరులను వెంటనే సమకూర్చుకోవాలన్నారు. పలు పద్దుల కింద ఇప్పటి వరకు ఆయా ఆసుపత్రులకు వెచ్చించిన నిధులకు ఆమోదం తెలిపారు. అన్ని ఆసుపత్రులలోను కావాల్సిన మెడికల్ ఎక్విప్‌మెంట్ తప్పని సరిగా అమర్చాలన్నారు. అందుబాటులో ఉన్న నిధులకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిర్వహణకు అవసరమైన వైద్య పరికరాలు, ఔషధాల కొనుగోలుకు కలెక్టర్ ఆమోదించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా వైద్య ఆరగ్య శాఖాధికారి డా. తిరుపతిరావు, డిసిహెచ్ ఎస్. డా. నాయక్, కె.జి.హెచ్. ఇఎన్‌టి, ఛెస్ట్, విక్టోరియా, మెంటల్ కేర్ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు డా. అర్జున్, డా. రఘునాదబాబు, డా. సాంబశివరావు, డా. హేమలత, ఎఎంసి కాలేజి ప్రిన్సిపాల్ డా. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డును పరిశుభ్రంగా రూపొందించండి

- చెత్త సేకరణ సమయాలు, వాహన సమయాలు తెలియజేయండి
- అందరు కార్మికులు బయోమెట్రిక్ వేయాలి
- విధులు నిర్వర్తించని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారాం సస్పెన్షన్
- మైక్రో ప్యాకెట్‌లవారీగా విధులు నిర్వర్తించాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ముప్పయి ఐదవ వార్డును మరింత పరిశుభ్రంగా రూపొందించేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా మంగళవారం 35వ వార్డు కైలాసపురం, శాంతిపురం, లక్ష్మీనారాయణపురం, సూరిబాబు నగర్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కైలాసపురం, శాంతిపురం మెయిన్‌రోడ్‌లో పర్యటించారు. రోడ్డుకు ఇరువైపుల కాలువలు ఆక్రమించి మురుగు ప్రవాహంనకు అవరోధంగా ఉన్నట్లు పరిశీలించారు. తక్షణం రోడ్డును డి-మార్కెట్ చేసి కాలువలను తెరవాలని ఆదేశించారు. 35వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు, బయోమెట్రిక్ పరిశీలించారు. ఐరిస్ వేసుకోవడం లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపారు. ఆ కార్మికులను పిలిపించి స్వయంగా కమిషనర్ ఐరిష్ తో బయోమెట్రిక్ నమోదు చేశారు.

మైక్రో ప్యాకెట్‌ల వారీగా విధులు నిర్వర్తించేలా చూడాలని ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీ మోహన్‌ను ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో సమయపాలన లేదని ఫిర్యాదు చేయగా కారణం తెలుసుకొని సరైన సమయానికి నీటిసరఫరా చేయాలని ఇ.ఇ కేశవరెడ్డిని ఆదేశించారు. ఫిట్టర్‌కు మెమో జారీ చేయాలని పేర్కొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం, అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారాంను సస్పెండ్ చేశారు. సూరిబాబునగర్ లోని శిధిలమై పాడుపడిన గృహాన్ని తొలగించాలని కోరారు.

ఇంటింటి నుండి చెత్త సేకరిస్తున్న కార్మికులను అభినందించారు. కొండవాలులో గృహాలు నిర్మించిన వారు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

కంపేక్టర్ బిన్ క్రింద అపారిశుధ్యాన్ని పరిశీలించి శుభ్రం చేయించారు. పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, ఇఇలు నరశింగరావు, కేశవరెడ్డి, ఏసిపి అమ్మాజీరావు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పౌష్టికాహారం పంపిణీ



విశాఖ సిటీ: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యాన మంగళవారం ఎంవిపి కాలనీలో గల లెబెన్స్‌హిల్ఫే పాఠశాలలో అంధ మరియు మానసిక దివ్యాంగులకు 23 రకాల స్వీట్లు, ఎనిమిది రకాల ఫలాలను ప్రోత్సాహకులు భావన స్కూల్ ప్రిన్సిపాల్ షణ్ముఖరావు సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపీ ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఎల్‌బి వెంకటరావు, విశిష్ట అతిధిగా హాజరైన జిల్లా మలేరియా అధికారి వై. మణి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్, ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ దివ్యాంగులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ప్రోత్సాహకుల పాత్ర అభినందనీయమన్నారు. జిల్లా మలేరియా అధికారి మణి మాట్లాడుతూ దివ్యాంగులపట్ల చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఈ విధంగా అందరూ పండ్లు మిఠాయిలు పంచడం అభిందించదగ్గ విషయమన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పి. సత్యకుమార్ మాట్లాడుతూ తమ ఫోరం నిత్యం బాలల హక్కుల పరిరక్షణకై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, భావన స్కూల్ ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, ప్రధాన కార్యదర్శి జి.వి. కుమార్, సభ్యులు వి. వేణుగోపాలరావు, లెబెన్స్‌హిల్ఫే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఎల్ రావు, సిబ్బంది, ఎ. లక్ష్మి, సూర్యశ్రీ, ఇ. జయశ్రీ, టి.ఎస్ఎన్. మూర్తి, వి. పార్వతి దేవి, భావన పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివరామకృష్ణ దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు

డాబాగార్డెన్స్: డాబాగార్డెన్స్ దరి అస్సాం గార్డెన్స్‌లో గల టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శివరామకృష్ణ దేవాలయంలో ఉమా చంద్రమౌళీశ్వరుని సన్నిధిలో ఈ నెల 12వ తేదీ నుండి నెల రోజుల పాటు కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించదలచినట్లు శివరామకృష్ణ దేవాలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిరోజూ స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించబడతాయి. 12వ తేదీ మొదటి సోమవారం, 19వ తేదీ 2వ సోమవారం, 26వ తేదీ 3వ సోమవారం, 3వ తేదీ 4వ సోమవారం అభిషేకములు, ప్రత్యేక పూజలు ఉదయం 5 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు తిరిగి సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు పూజలు నిర్వహించ బడును. వీటితో పాటు ఆకాశ దీపారాధన, సామూహిక రుద్రాభిషేకము మరియు ప్రతి సోమవారం మధ్యాహ్నం 12 గం॥లకు నారాయణ సేవ నిర్వహించబడును. పై కార్తీకమాస ఉత్సవాలలో పాల్గొనదలచిన వారు నేరుగా ఆలయ సిబ్బందిని లేదా ఆలయ అర్చకులను సంప్రదించి తమ పేరు గోత్ర నామాలను నమోదు చేసుకోవలెనని దేవాలయ కమిటీ తెలియజేసింది.

# నాలుగు గ్రామాల్లో మెటల్ రోడ్లు

కొయ్యూరు: మర్రివాడ పంచాయతీ నిమ్మలగొంది, అంతాడ పంచాయతీ గంపరాయి, శరభన్నపాలెం పంచాయతీలో శరమండ, దద్దుగులలో మెటల్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని పిఆర్‌జేఈ బసవేశ్వరరావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆ రోడ్లను పరిశీలించామన్నారు. పాత రోడ్డుపై మెటల్ రోడ్లను వేస్తామని తెలిపారు.

# ఆదిభట్లకు విశిష్టపురస్కార ప్రదానం

## లలిత కళాసమితి వారిచే స్వర్ణకంకణం, బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ వత్కారం



విజయవాడ: కవితా రచనలు, నాటక, ఆధ్యాత్మిక రంగాలలో అతను చేసిన సేవలు, ఆధ్యాత్మిక ప్రసంగకర్త, వివిధ పత్రికలలో కాలమిస్టు, విద్యా సేవకుడిగాను వివిధ రంగాలలో విశిష్ట సేవలందించినందుకుగాను ఆదిభట్ల రమా ప్రసాద్‌కు విజయవాడ లలిత కళాసమితి వారు స్వర్ణకంకణాన్ని ప్రదానం చేస్తూ, విశిష్ట పురస్కారాన్ని అందిస్తూ మరియు బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ బిరుదుతో విజయవాడలోగల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత ఆదిభట్ల మాట్లాడుతూ ఈ సత్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో తనశక్తిమేర ఇంకా ఈ కార్యక్రమాలను విస్తృతపరుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్, డిప్యూటీ మేయర్, ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్తలు, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన వివిధ రంగాల నిపుణులు తదితర దిగ్గజాలు హాజరై ఆదిభట్ల నిండు నూరేళ్లు సమాజానికి అంకితభావంతో మరిన్ని సేవలందించి విలసిల్లాలను కోరుకున్నారు.

# గోవర్ధనపూజ మరియు గోపూజ



సింహాచలం: 5 వేలసంల క్రితం శ్రీకృష్ణభగవానుడు గోవర్ధనపర్వతాన్ని చిటికినవేలితో పైకెత్తి బృందావనంవాసులను ఇంద్రుని ఆగ్రహం నుంచి రక్షించినాడు .ప్రస్తుతం గోవర్ధనగిరి పర్వతం ఉత్తర్రపదేశ్‌లోని మథుర జిల్లాలో బృందావనం వద్ద ఉన్నది. ప్రతీ సంవత్సరం కృష్ణుడు గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తిన రోజున గోవర్ధనపూజ నిర్వహించడం ఆనవాయితి. 8 నవంబర్, 2018న గోవర్ధన పూజను హరేకృష్ణ మూవ్మెంట్, విశాఖపట్నంవారి ఆధ్వర్యంలో శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం వారి సహకారముతో సంయుక్తముగా అడవివరము నందు గల గోశాలనందు సాయంత్రం 6:00 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించబడునని యదురాజదాస వారు పేర్కొన్నారు. వివిధ రకాల తీపి పదార్థాలతో గోవర్ధనగిరి పర్వతాన్ని తయారుచేసి పూజలు నిర్వహించబడతాయి. పూజల అనంతరం దీనిని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టటం జరుగుతుంది. అనంతరం గోమాతకు పూజలు నిర్వహించడం జరుగుతుందని స్వామి తెలిపారు. ఈ సమావేశంలో స్వామిజి యదురాజదాస, శ్రీవైకుంటేశ్వర దాస హరే కృష్ణ మూవ్మెంట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంతో సంతోషం



విశాఖ సిటీ: అన్నదానంతో సంతోషం అని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె గోపాల్‌రెడ్డి అన్నారు. తాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీ గ్రామాల దేవత పరదేశమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం గోపాల్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రతి ప్రాంతంలో ఆలయాల వద్ద అన్నదానాలు జరగడం సంతోషంగా ఉందని అన్నారు. 31వ వార్డులో అనేక సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని, పరదేశమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశామని, దానం చేయడంలోనే ఆనందం ఉందని అన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఆధ్యాత్మిక చింతన ఎంతైన అవసరమని, దాని ద్వారానే మానసి ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగిఉంటే జీవితానికి సార్థక ఏర్పడుతుందన్నారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనెల పోలారావు, గౌరవ అధ్యక్షుడు సీరం తాతాజీ, కోశాధికారి ఎస్ అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు వానపల్లి నూకరాజు, కోరాడ సత్యశివరావు, జీరు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకలలో 'తారాజువ్వలు' ఈ విద్యార్థులు







సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ అంటే చివరిగా ఐటి ఉద్యోగం, భారీ వేతనం, విదేశాలలో కాలు మోపడం అన్నంతగా విద్యార్థులలో అటు తల్లిదండ్రులలో వేళ్ళూనుకుంది. ఐతే పాత రోజులలో లాగా కాక కాలానుగుణంగా ఐటి కంపెనీల ఆలోచనలలో మార్పులు వస్తు ప్రాంగణ నియామకాలు తగ్గిపోతూ నూతన నైపుణ్యాలు గల యువత కోసం ప్రముఖ కంపెనీలు అన్వేషిస్తున్నాయి. ఇంకో వైపు ఆటోమేషన్ భయం ఇంజనీరింగ్ చదివే యువతను వెంటాడుతోంది. ఇలాంటి పరిస్థితులలోను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ సత్తాను చాటుతూ తారాజువ్వలుగా దూసుకుపోతున్నారు.

ఒకటి కాదు, రెండు కాదు పదులు, వందలు దాటి వెయ్యిమందికి పైగా గీతం విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో విజయం సాధించి వెలుగులు విరజిమ్మారు.తారాజువ్వలగా ఈ దీపావళిలో కాంతులు వెదజల్లుతున్న విద్యార్థులను పలకరిస్తే...

1. ఆర్. శ్రీజ: కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం: టాటా కన్సలటెన్సి సర్వీసెస్ నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో విజయం సాధించి రూ.7 లక్షల వార్షిక వేతనంతో టి.సి.ఎస్ డిజిటెల్‌కు ఎంపికవ్వడం ఆనంధంగా ఉంది. దీనికోసం గత రెండేళ్ళ నుంచి ప్రిపేర్ అయ్యాను. గీతంలో మోడల్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. ఐటి రంగంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకుంటు ఇంటర్వ్యూలో విజయం సాధించాను.

2.లిఖిత చంద్ర జామి: కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం: ఇన్‌ఫర్ మేటికా సంస్థ నిర్వహించిన కేంపస్ ఇంటర్వ్యూలో రూ.6.7 వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాను. నాలుగో సంవత్సరం చదువుతుండగానే పెయిడ్ ఇంటర్నెషిప్ తో ఈ ఉద్యోగం లభించడం సంతోషంగా ఉంది. సాఫ్ట్‌వేర్ రంగంలో కొత్త ఆవిష్కరణలు చేయాలన్నది నాలక్ష్యం.

3.అంజలి. కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం:ప్రముఖ సంస్థ డెల్లాయిట్ లో యు.ఎస్ అడ్వయిజర్‌గా రూ.6.2 లక్షల వార్షక వేతనంతో ఉద్యోగం లభించింది. నాలుగ రౌండ్ల ఎంపిక పరీక్ష అనంతరం ఈ ఉద్యోగానికి ఎంపిక అయినట్లు ప్రకటించారు. గతం లో కంటే భిన్నంగా ఇంటర్వ్యూ జరిగినా గీతంలో శిక్షణ ద్వారా విజయం సాధించాను.

4 ఎమ్.సూర్యశ్రీనిధి:కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం:డ్రీమ్ కంపెనీ మైక్రోసాఫ్ట్ లో రూ.10 లక్షల వార్షక వేతనంతో ఉద్యోగ లభించటం గర్వంగా ఉంది. ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం నుంచే కోడింగ్ వంటి అంశాలపై దృష్టి సాధించడం, గీతంలో మోడల్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం నాకు సహాయి పడింది.

5. కృష్ణ ప్రియ: కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం: ఇంజనీరింగ్ మూడో సంవత్సరంలో ఉండగా మైక్రో సాఫ్ట్ లోని మహిళా ఇంజనీర్లు మాకు శిక్షణ అందించారు.గీతం ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహం కూడా తోడై ఇన్‌ఫర్ మేటిక సంస్థలో రూ.6.7లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది.

6.ఆర్. కృష్ణకాంత్: ఇసిఇ 4వ సంవత్సరం:టాటా కన్సలటెన్సి సర్వీసెస్‌లో ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ గా రూ.9 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థానానికి చేరాలన్న నాకల ఇలా నెరవేరుతోంది.రెండో ఏడాది నుంచి ఉద్యోగ సాధన పై దృష్టి పెట్టాను. గీతంలో జరిగిన ప్రతి శిక్షణ కార్యక్రమంలో కొత్త విషయాలను నేర్చుకుంటు ఈ విజయం సాధించాను.కోడింగ్ పై జరిగిన పోటీలలో పాల్గొనడం ఉపయోగపడింది.7.పి.ఇ.కే.ప్రణిత:కంప్యూటర్ సైన్స్ 4వ సంవత్సరం: మైక్రోసాఫ్ట్ సంస్థలో రూ.10.23 లక్షల వార్షక వేతనంతో ఉద్యోగం లభించటం ఆనంధంగా ఉంది. ఈ విజయం కోసం మూడేళ్ల నుంచి సాధన చేస్తున్నాను.సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రస్తుతం కంపెనీల ఎంపిక విదానం మారుతోంది.దానికి తగ్గట్టుగా గీతంలో శిక్షణ ఇంవ్వడం నా విజయానికి ఉపయోగపడింది.

## గీతంలో సి.వి.రామన్ 130వ జయంతి

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 130వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో గల సర్.సి.వి.రామన్ విగ్రహం వద్ద గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్‌రావు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గైరమ్మ విగ్రహ ప్రతిష్ఠ



అనకాపల్లి ... స్థానిక గవరపాలెంలో శాంతినగర్‌లో శాంతి వినాయక యూత్ సభ్యులు ఆద్వర్యంలో గౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. గౌరీ పరమేశ్వరుల మహెూత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా మాదిరిగా ఈ ఏడాది మేళతాళలు మంగళవాయిద్యాలు వేద పండితుల మంత్రోశ్చరణల మద్య ప్రతిష్టించారు. మహిళలు సంఘం యువకులు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. అమ్మవారిని మోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. దారి పొడువున దారి పొడుగున భక్తులు దర్శించుకుని తరించారు. బుద్ద మోహన్, దొడ్డి చంద్ర, బుద్ద అప్పలనాయుడు, వంశీ, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## పటాకులపై కొంత నిషిద్ధం

ఆధునిక కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రధానాంశంగా ముందుకు వచ్చిందనేది పటాకులు కాల్చడంపై సుప్రీంకోర్టు తాజా తీర్పు ద్వారా మరోసారి ధ్రువపడ్డది. పటాకులు కాల్చడంపై అనేక ఆంక్షలు విధించినప్పటికీ, సుప్రీంకోర్టు సామాజిక, మతపరమైన, ఆరోగ్య సంబంధిత అంశాలన్నిి పరిగణనలోకి తీసుకున్నది. దీపావళి సమీపిస్తున్న నేపథ్యంలో పటాకులు కాల్చడాన్ని పూర్తిగా నిషేధించకుండా, మరోవైపు ఆరోగ్య సమస్యగా పరిణమించకుండా పరమోన్నత న్యాయస్థానం సమతులమైన తీర్పు ఇచ్చింది. దీనివల్ల ప్రజల మతపరమైన అలవాట్లను గౌరవిస్తూనే, నేటికాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తించింది. పటాకుల పరిశ్రమపై ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బతినకుండా చూడాలన్న విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకున్నట్టయింది. వాతావరణాన్ని కలుషితం చేయని, పెద్దగా శబ్దం చేయని మెరుగైన పటాకులను మాత్రమే అనుమతించింది. ఇందుకు భిన్నమైన పటాకులను ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్ని నిషేధించింది. దీపావళి నాడు రాత్రి ఎనిమిది నుంచి పది గంటల వరకు మాత్రమే పటాకులు కాల్చాలని కూడా నిర్దేశించింది. క్రిస్మస్ నాడు, ఆంగ్ల సంవత్సరాది నాడు రాత్రి 11.55 నుంచి 12.30 గంటలకు వరకు మాత్రమే కాల్చాలని కూడా పేర్కొంది. వరుసగా పేలే పటాకులను కూడా నిషేధించింది. దీనివల్ల వాయు, ధ్వని కాలుష్యంతోపాటు చెత్త పేరుకుపోతుందని వివరించింది. 2015లో ఇద్దరు శిశువుల పేరిట ఒక పిటిషన్ దాఖలైంది. ఢిల్లీలో వాయు కాలుష్యం వల్ల, ప్రత్యేకించి పటాకులు కాల్చడం వల్ల తమ జీవించే హక్కుకు భంగం కలుగుతుందని వారి తండ్రి ద్వారా పిటిషన్ దాఖలైంది. దీంతో సుప్రీంకోర్టు గతేడాది పటాకులు కాల్చడాన్ని నిషేధించింది. దీంతో పటాకుల ఉత్పత్తిదారులు తమ జీవనోపాధికి భంగం కలుగుతుందని కోర్టును ఆశ్రయించారు. దీనిపై సమగ్రంగా విచారించిన న్యాయస్థానం పటాకులపై ఆంక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఇకముందు దేశవ్యాప్తంగా మత విశ్వాసాలు, పర్యావరణ సమస్యలకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా మారుతుంది.

సుప్రీంకోర్టు తీర్పులో అనేక ప్రధానాంశాలున్నా యి. హానికర పటాకులను మొదటగా ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్నే నిషేధించింది. హానికర పటాకలను నిరోధించే క్రమంలో ఆన్‌లైన్ అమ్మకా లను కూడా నిషేధించడం గమనార్హం. న్యాయస్థా నం ఒక ఢిల్లీని మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, కాలుష్యాన్ని దేశవ్యాప్త సమస్యగా గుర్తించింది. నిజానికి దేశంలోని అనేక నగరాలు ఇప్పటికే కాలుష్యం బారినపడ్డాయి. ఒక మతానికి చెం దిన పండుగలకే కాకుండా, ఏ మతానికైనా ఈ నిషేధం వర్తిస్తుందని కోర్టు తన తీర్పు ద్వారా స్పష్టం చేసింది. మత భావనలను ఆధారం చేసుకొని ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే హక్కులేద ని పేర్కొన్న ది. రాజ్యాంగంలోని 21వ అధికరణం ద్వారా పర్యావరణ పరిరక్షణకు హామీ లభిస్తుంది. మరోవైపు 25 అధికరణం ద్వారా మత స్వాతంత్ర్యానికి హామీ లభిస్తున్నది. అయితే 25 అధికర ణం 21వ అధికరణానికి లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నది. ప్రజల ఆరోగ్యానికి, జీవితాలకు నష్టం చేసే మతాచారాని కి 25 అధికరణం కింద హామీ లభించదని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టంగా వివరించింది. ఆరోగ్యానికి హాని కలుగనిరీతిలో మతాచారాలను అవలంబించవచ్చునని ఊరట కలిగించింది. పటాకులలో హానికర పదార్థాలు ఏవీ వాడకూడదని పేర్కొన్న సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించిన ప్రమాణాలను తనిఖీచేసి ధ్రువీకరించే బాధ్యతను పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థకు అప్పగించింది. హానికర పదార్థాలున్న పటాకులను ఇప్పటికే తయారుచేసి ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా తొలిగించాలని కూడా ఆదేశించించింది. దీనివల్ల ప్రమాదకర పటాకులను రహస్యంగా చౌకగా పేదలకు అమ్మే ప్రమాదం లేకుండా చేసింది. పం డుగల సందర్భంగా సామూహికంగా పటాకులు కాల్చడానికి ఉమ్మడి స్థలం కేటాయించాలని కూడా కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. జాతీయ రాజధాని ప్రాంతంలో వారంలోగా ఇటువంటి స్థలాలను గుర్తించాలని కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి, ఈ పరిధిలోకి వచ్చే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వడం, ప్రభుత్వాలు చట్టాలు చేయడం సరే, కానీ వాటిని అమ లుచేయడం అంత సులభం కాదు. హానికర పటాకులు అమ్మకుండా ఆయా ప్రాంతాల పోలీసు అధికారి బాధ్యత వహించాలని కూడా న్యాయస్థానం పేర్కొనడం గమనార్హం. ఏ ప్రాంతంలోనైనా నిషేధిత పటాకుల అమ్మకం సాగితే, సంబంధిత ప్రాంత పోలీసు అధికారి కోర్టు ధిక్కారానికి పాల్పడినట్టు అవుతుందని కోర్టు పేర్కొన్నది.



y.s. జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తియిన సందర్భంగా 26 వ వార్డులో వార్డు అద్యక్షులు కనక రేడ్డి ఆద్వర్యంలో 108 కొబ్బరి కాయల తో దూర్గాలమ్మ దేవాలయం లో పూజలు చేశారు ఈకార్యక్రమంలో వై యస్.ఆర్.సి.పి దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టరు పీవీ రమణమూర్తి పాల్గోన్నారు. 26వవార్డులో మంగళవారం జరిగిన కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు అలుపన కనకరెడ్డి.ఆదివిష్ణురెడ్డి. సుబ్రహ్మణ్యం, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, యాసిన్, రమణమ్మ, శ్రీనువాసు, మహ్మద్‌అలీ, శివ, సుధ, రామజోగినాయుడు, చల్లరావు, దుర్గాప్రసాద్, నాగు. ప్రభాస్.

## ఘనంగా ఎస్ఆర్ఎఎస్ అప్పలనాయుడు జయంతి



అనకాపల్లి : మాజీ మంత్రి ఎస్ఆర్ఎఎస్ అప్పలనాయుడు జయంతి వేడుకలు కశింకోట ఆర్ఈసిఎస్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అప్పలనాయుడు విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు ఆర్ఈసిఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, ఆర్ఈసిఎస్ ఏఓ జానకిరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొణతాల కోటీశ్వరరావు, ఎస్. బలరాం, రామాజీ, పరదేశినాయుడు టీడీపీ నాయకులు వేగి గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి తనిఖీ చేసిన ఎస్ఎస్ఎ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రకళ



కేజిబివిని పరిశీలిస్తున్న చంద్రకళ



విద్యార్థినులతో మాట్లాడుతున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి కేజిబివి విద్యాలయంను మంగళవారం ఎస్ఎస్ఎ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రకల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పాఠశాలలో మౌలిక వసతులు, మెనూ అమలు చేస్తున్న తీరు, పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారు. వసతి గృహం, భోజనంపై పిల్లల అభిప్రాయాలను తెలుసుకొని సంతృప్తి చెందారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అంచనా వేశారు. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులనుద్దేశించి గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా బాగా కష్టపడి 10/10 జిపిఎ సాధించాలని ఆకాంక్షించారు.

ఆమెతో పాటు విశాఖపట్నం ఎస్ఎస్ఎ జిసిడిఒ రాజేశ్వరి, పాఠశాల ప్రత్యేకాధికారి భవానీ, పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## గీతం 'వర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

### సైన్స్ కళాశాల జట్టు పై టెక్నాలజీ జట్టు విజయం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం జరిగిన ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జట్టుపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 2-1 స్కోరుతో విజయం సాధించింది. గీతం వైద్య కళాశాల మైదానంలో హెూరాహోరీగా సాగిన ఈ పోటీలో విజేతల జట్టులోని అమృత్, అఖిల్ పోరాట పటిమ కనబరిచి జట్టు విజయానికి అవసరమైన గోల్స్ సాధించారు. కాగా పోటీలలో భాగంగా మంగళవారం నాడు అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలను గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం ప్రొ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.శివరామకృష్ణారావు, మానసాస్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ పి.రామకృష్ణన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగం ప్రతినిధి డాక్టర్ జి.ఎస్. వర్మ హజరయ్యారు.

## ఇంటింటా దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అన్నారు. మంగళవారం పట్టణంలో ఇంటింటి తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, ఆంధ్రప్రదేశ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుండడం అలాగే, ప్రజలు కూడా, తెలుగుదేశంపార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో సభ్యత్వనమోదు కార్యక్రమంలో పాల్గొనడం హర్షనీయమన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 70 లక్షల మంది, సభ్యత్వ కార్యక్రమాలలో నమోదు అయ్యారని, హర్షం వ్యక్తం చేసారు. పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, రేబాక ఈశ్వరరావు, 14 వ వార్డు అధ్యక్షులు గణపతి, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కాశీ అన్నపూర్ణమ్మ విగ్రహ ప్రతిష్ట



అనకాపల్లి : అద్యాత్మితకత పెంపొందించుకోవడం ద్వారా మనిషి సన్మార్గంలో జీవించ గలుగుతాడని, డాక్టర్ కె. విష్ణుమూర్తి, డాక్టర్ సత్యవతి తెలిపారు. మండలంలో బట్లపూడి గ్రామంలో సోహం ఆశ్రమంలో స్వయాన కాశీ నుండి తీసుకువచ్చిన కాశీ అన్నపూర్ణమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామంలో మహిళలు అగ్నిహెూత్రులు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు అన్నపూర్ణమ్మను పూలతో అలంకరించారు. భక్తులకు పెద్దసంఖ్యలో పాల్గొని అన్నపూర్ణమ్మ నిజస్వరూపంను చూసి పలువురు మంత్రు ముగ్దులయ్యారు. లలితా సహస్ర పారాయణం మహిళలు నిర్వహించారు. నిజరూప దర్శనం మూడు రోజుల వరకు ఉంటుందని, సోహం ఆశ్రమం నిర్వాహకులు కాండ్రేగుల రవి తెలిపారు. విగ్రహ ప్రతిష్ట దినం పురస్కరించుకుని, పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిత్య అగ్నిహెూత్రులు, గొంతిన సత్యారావు, అనకాపల్లి డిసిటివో రాంబాబు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### గంటస్తంభం గడియారాన్ని

## 15రోజుల్లో రిపేరు చేయిస్తాం

### మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్



విజయనగరం : విజయనగరం పట్టణంలోని చారిత్రాత్మిక కట్టడం గంటస్తంభం గడియారాన్ని 15 రోజుల్లో రిపేరు చేయించి వాడుకలోనికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం గంటస్తంభం గడియారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంటస్తంభం గడియారం కొన్ని టెక్నికల్ సమస్యలు వలన వాడుకలో లేదన్నారు. దీనిని రిపేరు చేయడానికి నిపుణులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గంటస్తంభాన్ని పూర్తిస్థాయిలో సుందరీకరణంగా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## సింహాచలం గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో ఘనంగా ఆశాడే



సింహాచలం : విశాఖ 72 వార్డు పరిధి సింహాచలం లో ఉన్న గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో ఆశ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఆశలేదా ఎస్పెరాన్స్ అనేది ఒక వ్యక్తి జీవితంలో సంఘటనలు మరియు పరిస్థితులకు సంబంధించిన ఒక అనుకూల ఫలితంపై ఒక నమ్మకంగా చెప్పవచ్చు. మతపరమైన అంశాల్లో, దీనిని ఒక శారీరక మనోద్వేగం వలె కాకుండా, ఒక ఆధ్యాత్మిక అనుగ్రహంగా భావిస్తారు. ఆశ అనేది మనస్తత్వ శాస్త్రంలో మరియు నిరాశావాదానికి వ్యతిరేకంగా ఉపయోగించే ఒక చికిత్సా లేదా క్రమమైన పద్ధతిని సూచించే నిశ్చయమైన ఆలోచన నుండి వేరుగా ఉంటుంది. అబద్ధమైన ఆశ అనే పదం పూర్తిగా ఒక విపరీత భావన మరియు అసాధారణ ఫలితంపై ఆధారపడిన ఒక ఆశను సూచిస్తుంది.ఆశ వర్కర్లు ఏవిదంగా రోగికి ఏవిధంగా జబ్బును ముందుగా తెలుసుకోవాలి అనే విషయాలను కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఒక రోగి సరైన పద్దతుల్లో మందులు సమయపాలనతో వాడగల్గితే వ్యాధి నుండి భయపడవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఆశ వర్కర్లు ఆరోగ్య పరిరక్షులుగా మారాలి. సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం బాధ్యత మీది ప్రతి జబ్బుకు మందులు ఉన్నాయని వాటిని ప్రాధమిక స్థాయిలో గమనించి సరైన మందులు వాడితే వ్యాది తగ్గుముఖం పడుతుందని అన్నారు. ప్రజలు భయంతో పదిమందికి తెలిస్తే ఏమనుకుంటారనే మొహమాటంతో వ్యాది నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం లేదని అలా చేయకుండా వీలైతే అందరూ పరీక్షలు చేయించుకుని వ్యాది భారిన పడితే మందులు వాడాలని కోరారు. వ్యాది ప్రాధమిక స్థాయిలో మందులు వాడితే డయాలసిస్ అనేది అవసరం ఉండదని అన్నారు.

అనంతరం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని వినతి పత్రాన్ని డాక్టర్ జగదీష్ కు అందజేశారు. ఆశ వర్కర్స్ అధ్యక్షురాలు మణి మాట్లాడుతూ ఆశ వర్కర్లతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. వారికో జాబ్ చార్ట్ కూడా లేదు. ఏ పని పడితే ఆ పని చేయిస్తున్నారు. వాస్తవానికి వారి పనులు చేసుకుంటూ రోజులో గంటో రెండు గంటలో మాత్రమే పనిచేయడానికి ఆశ వర్కర్లను ఏర్పాటు చేశారు. కానీ ఆచరణలో రోజంతా వారితో పనిచేయిస్తున్నారు. అయినా సరే వారికి కడుపు నిండా జీతం ఇవ్వడం లేదు. వారికి కేటాయించిన పని మాత్రమే కాకుండా ఇతర పనులు కూడా చేయిస్తున్నారు. అలా చేసిన పనికి అదనపు పారితోషికం కూడా ఇవ్వడం లేదని ఆమె వాపోయారు. మావినతి పత్రాన్ని నేడు డిఎమ్ ఎండ్ హెచ్ ఓ కూడా అందజేస్తామని అన్నారు. మాడిమాండ్లను ఒప్పుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జీవన్ ,జగదీష్ రామకృష్ణ మరియు గోపాలపట్నం సీఐటీయూ ముద్దాడ ప్రసాద్ ఆశా వర్కర్స్ అధ్యక్షులు దాడి కళావతి కార్యదర్శి శ్యామల సునీత తదితరులు పాల్గొన్నారు.



**26వ వార్డులో మంగళవారం వైస్సార్ సీపీ. సౌత్ సమన్వయ కర్త డాజపైడివెంకటరమణమూర్తి సమక్షంలో వైస్. జగన్ మోహన్ రెడ్డి తల పెట్టున ప్రజా సంకల్పయాత్ర 365రోజులు అయినా శు భసందర్బంగా వార్డు అధ్యక్షుడు అలుపన కనకరెడ్డి ఆదివార్యంలో పాపాహోమ్ లో పేదపిల్లలుకు అన్నదానం జరిగినది అలాగే వార్డులో వున్నా దుర్గలమ్మ గుడిలో పూజలు నిర్వహించడం పాటు గుడి ఆవరణ లో 365కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.**

## జగన్ ప్రజాసంకల్పయాత్ర ప్రపంచ చరిత్ర

విజయనగరం: రాష్ట్రప్రతిపక్షనేత వైయస్సార్ సిపీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్ర ప్రపంచ చరిత్రలోనే అద్వితీయ ఘట్టమని ఆయన పాదయాత్ర ప్రజల ఆశీర్వాదంతోనే ఏడాది పూర్తి చేసుకుందని మజ్జి శ్రీనివాసరావు కొనియాడుతూ ఆనంద భరితలయ్యారు. ప్రజా సమస్యలుపై చరిత్రలో సుదీర్ఘ పాదయాత్ర చేసిన నేతలు ఇంతవరకు చరిత్రలో ఎవరూలేరన్నారు. పాదయాత్ర ప్రారంభంలో తెలుగుదేశం నాయకులు అవహేళన చేశారని, ప్రజలనుండి వస్తున్న అనూహ్య స్పందన చూసి అధికార పార్టీ నేతలు జగన్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నాలు, పాదయాత్రకు ఆటంకాలు కల్పిస్తున్నారన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# కరువు జిల్లాగా ప్రకటించాలి: వైయస్సార్ చిన శ్రీను

విజయనగరం: తెలుగుదేశం ప్రభుత్వం అవినీతి, అసమర్ధ పాలన ఫలితంగా కరవుతో అల్లాడిపోతున్న జిల్లాను కరవు జిల్లాగా వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో పలు నీటిజలాశయాలున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోక పోవడం వలన జిల్లాలో 25 మండలాలులో కరవు నెలకొందన్నారు. ఇప్పటికే జిల్లాలో గల కరవు పరిస్థితులు కారణంగా రైతులు , రైతుకూళీలు వలసలు పోయారని వలసలు నివారణకు చర్యలు చేపట్టాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ చరిత్రలోనే అత్యంత అరుదైన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర సమయంలో రైతులు, ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి వారి గోడు వినిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ౦ంద్రబాబునాయుడు తన పార్టీ ప్రజాప్రతినిధులు కలిసి జిల్లాలో గల అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని శ్రీనివాసరావు ఆరోపించారు. జ్యూట్ పరిశ్రమలు మూతపడి పదివేల మంది కార్మిక కుటుంభాలు రోడ్డున పడినా పట్టించుకున్న నాధుడు లేడన్నారు. ఎన్.సి.ఎస్.చక్కెర పరిశ్రమ రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదని భీమసింగి చక్కెర ప్యాక్టరీ కూడా వచ్చే ఏడాది క్రషింగ్ జరుగుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. జిల్లాలో జరుగుతున్న అవినీతిపై అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికి వారు నియంత్రించలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇల్లు, పెన్షన్ వంటివి ప్రభుత్వం నుండి పొందడానికి కూడా న్యాయస్థానం వరకూ వెళ్లవలసిన దుస్థితి దాపురించిందని శ్రీనివాసరావు అన్నారు. కరువతో రైతులు , సమస్యలుతో ప్రజలు అల్లాడిపోతున్నప్పటికి వారిని ఓదార్చే నాధుడు లేకపోవడం విచారకరమన్నారు. అధికార పార్టీ మంత్రులు, ప్రజాప్రతినిధులు జిల్లాలో నెలకొన్న పరిస్థితులుపై ఏనాడైనా సమీక్షలు నిర్వహించారా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రజాప్రతినిధులు జిల్లా ప్రజలకు ద్రోహం చేస్తున్నారని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజాసంకల్ప యాత్ర నిర్వహిస్తున్న వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వైకాపా రాష్ట్ర సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ సారధ్యంలో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. నాలుగేళ్ళు ఎన్‌డిఏ



ప్రభుత్వంతో అంటకాగిన చంద్రబాబు నాయుడు జిల్లాకు ప్రకటించిన మెడికల్ కాలేజీ, గిరిజన యూనివర్సిటీ, లళిత కళల అకాడమీ ఏర్పాటు, గ్రీన్‌ఫీల్డు ఎయిర్‌ఫోర్టు వంటి హామీలుకూడా నెరవేర్చలేదన్నారు.భోగాపురం ఎయిర్‌ఫోర్టు ఏర్పాటుకు రైతులు తమ విలువైన రెండువేలు ఎకరాల భూములు ఇస్తే ఆ భూములకు న్యాయమైన నష్టపరిహారం కూడా ప్రభత్వం చెల్లించనందున ఆరైతులకు న్యాయస్థానం తీర్పుతో న్యాయం జరిగిందని శ్రీనివాసరావు వెల్లడించారు. నాలుగేళ్లు కేంద్ర విమానయాన శాఖా మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు, అశోక్‌గజపతిరాజులు జిల్లా అభివృద్ధిపై దృష్టిపెడితే ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు 40 శాతం పనులు పూర్తయ్యేవని వారి అవినీతి మూలంగానే నేటికి పని ప్రారంభం కాలేదని శ్రీనివాసరావు ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు జిల్లా ప్రజల సమస్యలుపై స్పందించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతాంగాన్ని ఆదుకోవాలని , రైతుకూళీలు, రైతులు వలసలు నివారించాలని ఆయన కోరారు.

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

## 53 రేషన్ కార్డులు మంజూరు

రోలుగుంటః మండలంలో ఏడాదిన్నరగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు తొలి విడతగా ప్రస్తుతం 53 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తహశీల్దార్ జాన్సన్ తెలిపారు. వీటిలో బల్జిపాలెం-2, కొమరవోలు-4, కొండపాలెం-2, రాజన్నపేట-9, బుచ్చంపేట-2, ఎంకె.పట్నం-3, జానకిరాంపురం-2, అడ్డసరం-1, జేపిఅగ్రహారం-1, శరభవరం-2, జగ్గంపేట-3, రత్నంపేట-1, బిబి.పట్నం-3. ఎన్.కొత్తూరు-3. కొంతలం-2 అంట్లపాలెం-3, రోలుగుంట-11 మంజూరు అయ్యా యని తెలిపారు. వీటిని రేషన్ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

# రోడ్డు పనులు పరిశీలన



పరవాడ:పరవాడ మండలము రావాడ పంచాయితీకి చెందిన దర్మారాయుడుపేట జంక్షన్ నుండిరావాడ వరకు తారురోడ్డు పనులు జరుగుచున్నవి. ఈ పనులును మంగళవారము జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్నా, పంచాయితీ ఎఇ కెయస్ యస్ రెడ్డి పరిశీలించారు. అనంతరము రోడ్డు కంట్రాక్టర్ తో మాట్లడుతూ రోడ్డు పనులు విషయంలో నాణ్యమైన వస్తువులును ఉపయోగించాలని సూచించారు. ఈయన వెంట వర్క్ ఇన్స్ పైక్టర్ తులసి, కాంట్రాక్టర్ అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర పురుగుపై అప్రమత్తం అవసరం

## వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ డి.మురళీధర్ రెడ్డి



విజయనగరం : వ్యవసాయంలో కత్తెర పురుగుపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ డి.మురళీ ధర్ రెడ్డి హెచ్చరించారు. ఇది అన్ని వాణిజ్య పండ్ల పంటలపై ప్రభావం చూపు తుందని అన్నారు. ఈ పురుగును గుర్తించటం జరిగిందని తెలిపారు. మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన వ్యవసాయ అధికారుల, శాస్త్రజ్ఞుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018లో దక్షిన భారతదేశంలో కర్ణాటకలో దీనిని కనుగొన్నామని పేర్కొన్నారు. ఖరీఫ్ మొక్కజొన్న సాగువుతున్న ఆంధ్ర, తెలంగాణల్లో ఇది వచ్చి పంటకు తీవ్రనష్టం వాటిల్లిందని తెలిపారు. రానున్న రబీలో 2 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న వేసే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులను అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్గించాలని అన్నారు. క్రాఫ్‌హాలిడే ప్రకటించాలని కోరడం సరికాదని, అన్నిపంటలపై దీని ప్రభావం రావచ్చు కాబట్టి తగువిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంటల భీమా ప్రోత్సహించాలని, తద్వారా నష్టనివారణ జరగుతుందని అన్నారు. శ్రీకాకుళంలో తిత్లీ పుఫాన్ వల్ల 2 లోల మంది రైతులు నష్టపోయారని అయితే 70వేల మాత్రమే భీమా చేయించారని తెలిపారు. వ్యవసాయశాఖ కత్తెర పురుగు పై పవర్ ప్రజంటేసన్ చేసింది. సమా వేశంలో వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు రవికుమార్, సంయుక్త సంచాలకులు జి.ఎస్.ఎం.ఎస్.లీలావతి, ఆత్మ పథక సంచా లకులు ఆశాదేవి, శాస్త్ర వేత్తలు విశాలాక్షి, లక్ష్మణ్, భీమా అధికారులు, ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీపైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న చినశ్రీను



వి జ య ్ న గ ్ ం : ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పైడి తల్లి అమ్మవారిని జిల్లా వై.యస్సార్. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) దర్శించు కున్నారు. మంగళవారం అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవ సందర్భంగా ఆయన పైడితల్లి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఆలయ పూజారులు వేదమంత్రాలు చదివి అమ్మవారి ఆశీర్వాదాలు శ్రీనివాసరావుకు అందించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా అందరికీ ఆచల్లనితల్లి అనుగ్రహం అందించాలని శ్రీనివాసరావు ప్రార్ధించారు. కార్యక్రమంలో జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిళ్ళా విజయకుమార్, అంబళ్ళ శ్రీరాములు నాయుడు, చనుమల వెంకటరమణ, ఎం.ఎల్.ఎన్.రాజు, పతివాడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

## మెగా గ్రౌండింగ్ మేళా విజయవంతానికి

# బ్యాంకర్లు సహకరించాలి

**రూ.44.64 కోట్ల విలువైన 10వేల 537 యూనిట్ల గ్రౌండింగ్ లక్ష్యంగా మేళా నిర్వహణ**
**2016-17 నుండి నేటి వరకూ బ్యాంకుల వారీగా నిర్ధేశించిన లక్ష్యాలను 12లోపు సాధించాలి**
**లక్ష్యాలకు, బ్యాంకులు చూపుతున్న లెక్కలకు పొంతన లేకపోవడంతో ఎల్‌డిఎంపై ఆగ్రహం**
**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం : ఈ నెల 12వతేదీన నిర్వహిస్తున్న మెగా గ్రౌండింగ్ మేళాను విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక డిసిసి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎకనమిక్ సపోర్టు స్కీమ్ మరియు ఆదరణ పథకాల క్రింద నిరుపేదలకు 2016-17 ఆర్థిక సంవత్సరం నుండి నేటి వరకూ మంజూరు చేసిన పలు యూనిట్లు గ్రౌండింగ్ మేళాను ఈనెల 12వతేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ గ్రౌండింగ్ మేళాలో భాగంగా విశాఖ జిల్లాలో రూ.44.64 కోట్ల విలువైన 10వేల 537 యూనిట్ల గ్రౌండింగ్ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే బ్యాంకు బ్రాంచ్‌ల వారీగా నిర్ధేశించిన లక్ష్యాలు, సాధనలో ఎంతో వ్యత్యాసం ఉందని, ఇందుకుగల కారణాలు ఏమని, లోపాలు ఎక్కడ ఉన్నాయని బ్యాంకర్లను కలెక్టర్ ప్రశ్నించారు. ఎస్ఎల్‌బిసిలో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు తప్పక అమలుపర్చాల్సిన బాధ్యత ఉందన్నారు.

బ్యాంకుల వారీగా నిర్ధేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ నిర్ధేశించిన లక్ష్యాలకు, బ్యాంకులు చూపుతున్న లెక్కలకు పొంతన లేకపోవడాన్ని కలెక్టర్ గ్రహించి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జేసీ-2 ఎ.శిరి, శ్రీనాధ్ ప్రసాద్, జెఎల్ఎన్.మూర్తి,, రమణ, గీతాదేవి, వి.జయప్రకాష్, వెంకటేశ్వరరావు, ప్రభాకరరావు తదితరులతో పాటు పలు బ్యాంకుల కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పేద వారికి ఇల్లు కల్పించిన ఘనత

# టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుంది

## ప్రభుత్వ విప్ గణబాబు



కంచరపాలెం : ఇల్లు లేని పేద వారికి ఎక్కువ శాతం ఇల్లు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కు తుందని పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గణబాబు పెర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 41 వ వార్డు పరిది సుబాష్ నగర్ వద్ద వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాధ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గ్రామదర్శిణి, నగర దర్శిని కార్యక్రమంలో పాల్గున్న ఆయన మాట్లడుతూ నియోజకవర్గం 41 వ వార్డు పరిదిలో సుమారు ఐదు వందల మంది లబ్ది దారులకు గృహలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా అనుకోకుండా జరిగిన ప్రమాదాల్లో మృత్యువాత పడ్డ వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహయం కింద చంద్రన్న బీమా అందించడం జరుగు తుందని పేద, మధ్యతరగతి వారి వివాహానికి పసుపు కుంకుమ పథకం కింద ఏబై వేలు ఆర్థిక సహయం అందించిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.వార్డు పరంగా ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని సూచిం చారు. అనతకుముందు కార్యక్రమంలో పాల్గున్న ఆయన వార్డు లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెంటకోట అజయ్ బాబు, కార్తీక్ కుటా, పివీ. రమణ, నగల అప్పలరాజు సుధా, నరసింగ రావు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణకు సహకరించండి

## టౌన్ ప్లానింగ్ అధికారులు హరిదాసు, శోభన్‌బాబు

విజయనగరం : ఐసుఫ్యాక్టరీ జంక్షన్ నుండి ధర్మపురి వరకు రోడ్ల విస్తరణ పనులను సహకరించాలని భవనాలు, భూయజమానులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు హరిదాసు, శోభన్‌బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పురపాలక సంఘం సమావేశ మందిరంలో రోడ్ల విస్తరణ సందర్భంగా నష్టపోయే భూ, భవన యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 అడుగుల విస్తీర్ణంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అనుకున్నప్పటికీ ప్రజల కోరిక మేరకు ధర్మపురి వెలుపల 80 అడుగులు, ఊరిలో 70 అడుగులు విస్తరణకు సమిష్టిగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ ద్వారా నష్టపోయిన వారికి కొత్త నిబంధనల ప్రకారం టిడిఆర్, నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. షాపులు పూర్తిగా కోల్పోయిన వారికి మరోచోట షాపులు ఇస్తామని తెలియజేశారు. త్వరలోనే పూర్తిస్థాయిలో మార్కింగ్ చేపట్టి, ఎవరికీ ఏమేరకు నష్టం వాటిల్లుతోందో, ఎంత పరిహారం అందజేస్తామో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో 21వ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోక్‌పిట్‌లకు సంబంధించిన పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలి



విశాఖపట్నం : జిల్లాలో గల అన్ని మండలాలలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మరియు సోక్‌పిట్‌ల నిర్మాణాలకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యాల మేరకు వేగవంతంగా పనులను పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల ప్రత్యేకాధి కారులు, మండల అభివృద్ధి అధికారుల బృందాలను ఆదేశించారు. మంగళ వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి తనిఖీలు చేపట్టాలన్నారు. ఘన వ్యర్థాలు యూనిట్లకు సంబంధించి ఇంకా స్థలం గుర్తించని వారు ఈ నెల 27వతేదీ నాటికి పనులను పూర్తి చేయడం, స్థలాలను గుర్తించిన రిపోర్టును సమర్పించాలన్నారు. సోక్‌పిట్‌లకు సంబంధించిన పనులను వచ్చే రెండు నెలలలో పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి జిల్లా కేటాయించిన పని దినాలను వేతనదారులకు పని కల్పించి నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి ఏజెన్సీ ప్రాంత మండలాలలో ఇంకా అసంపూర్తి స్థాయిలో ఉన్నాయని పదిరోజుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జి.సృజన, రమణమూర్తి, దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 8న విద్యార్థులకు అందుబాటులో 'వీల్లేస్ ఆన్ వెంబ్లెస్' వాహనం



విశాఖపట్నం: సెంచూరియన్ విశ్వ విద్యాలయం ఆంధ్రప్రదేశ్ 3డి అనుభవం విఆర్ & ఏఆర్ టెక్నాలజీలలో అధునాతన సాంకేతికలను పంచుకోవడానికి డస్సాల్ట్ ప్రాన్స్ ఒక ఎంఓయూ సంతకం చేసింది. పర్చువల్ రియాలిటీ అనేది ప్రపంచ తరగతి విఆర్ సాఫ్ట్వేర్తో 3డి అనుభవంతో ప్రజలకు విజ్ఞానం మరియు ఉపయోగానికి 4చక్రాలలో అందు బాటులో ఉంది. మొత్తం సౌకర్యం బాగా తెలిసిన 'వీల్ ఆన్ జ్ఞానం' అని పిలుస్తారు. డాక్టర్ పి.పల్లవి రిజిస్ట్రార్, డా.పిఎస్‌వి.రామారావు, డీన్, డాక్టర్ ఎం.వంశీ కృష్ణ అసోసియేట్ డీన్, హెడ్స్ విభాగాలు, వందలాది విద్యార్థులు పాల్గొంటారు. పైన ఉన్న సాఫ్ట్‌వేర్‌తో పెద్ద మరియు చిన్న, ఆటోమొబైల్స్, నౌకలు, జలాంతర్గా ములు, కృత్రిమ బయో పరికారాలు మొదలైన వాటిని తయారు చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులకు 'వీల్లేస్ ఆన్ వెంబ్లెస్' వాహనం అందుబాటులో ఉంది. 2018 నవంబరు 8న పైన పేర్కొన్న జ్ఞాన వాహనం పార్క్ హోటల్ సమీపంలో వైఎంసిఏ ముందు 6.30 నుండి 8.30 మధ్య ప్రజలకు అందుబాటులో వుంటుంది. పబ్లిక్, సెంచూ రియన్ యూనివర్శిటీ ఆంధ్రప్రదేశ్, దశాల్ట్ సిస్టమ్స్ అందించిన ఉన్నత సాంకేతిక సౌకర్యాన్ని సందర్శించడానికి విద్యార్థులు ఆహ్వానించబడ్డారు.

# శ్రీచైతన్యలో ఘనంగా సేఫ్ ఇండియా

నర్సీపట్నంః నియమాలు పాటించడం వల్ల ప్రయాణం సుఖవంతం అవుతుందని నర్సీపట్నం ట్రాఫిక్ ఎస్సై కె.మురళీధర్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సేఫ్ ఇండియా పేరిట రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. సభను ముఖ్య అతిధి టౌన్ ఎస్సై కె.మురళీధర్ ప్రారంభించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రాణాంతకం, హెల్మెట్ లేనిదే డ్రైవింగ్ చేయరాదని వివరించారు. అనంతరం 500 మంది విద్యార్థులచే ఏర్పాటు చేసిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ రోడ్డుపై వేటిని కోల్పోయినా తిరిగి సంపాదించవచ్చు కానీ అజాగ్రత్త వల్ల ప్రమాదంలో కోల్పోయిన ప్రాణాలను తిరిగి తెప్పించలేమన్నారు. స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల సేఫ్ ఇండియా పేరిట విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి వారికి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించామన్నారు.

# "కేర్'లో పెర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటమి శస్త్రచికిత్స విజయవంతం



విశాఖపట్నం: విశాఖ కేర్ ఆసుపత్రికి చెందిన గ్యాస్ట్రో ఎంట్రాలజి వైద్యులు ఒరిస్సాకు చెందిన మహిళకు ఉదర కోశానికి సంబంధించిన వ్యాధికి పెర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటమి అనే అధునాతన శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడారు. మంగళవారం ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాధిపతి డాక్టర్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ ఒరిస్సాకు చెందిన ఒక మహిళ గత ఏడాది కాలంగా ఆహారం తీసుకోలేకపోతుందని, ఆమెకు ఛాతిలో నొప్పి రావడమే కాకుండా ఏది తిన్న వాంతులు కావడంతో కేర్ ఆసుపత్రికి వైద్య చికిత్సల కోసం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆమెకు పరీక్షల అనంతరం అకలాసియా అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు గుర్తించామని అన్నారు. పోయెమ్ అనే అధునాతన విధానంతో శస్త్రచికిత్స నిర్వహించామని పేర్కొన్నారు. శరీరంపై ఎటువంటి కోత, కుట్లు, రక్తస్రావం లేకుండా చికిత్స మొత్తం ఆధునిక ఎండోస్కోప్ వైద్య పరికరాలతో పూర్తిగా విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఈ సమావేశంలో కేర్ ఆసుపత్రి ఎండి డాక్టర్ టి.మోహన్, ఎస్.మహరాజ్, డా.విశాల్ పాల్గొన్నారు.



జననేత జగన్మోహన్ రెడ్డి నిర్విరామంగా సాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర మంగళవారానికి 365 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 29వ వార్డులో వార్డు అధ్యక్షురాలు పద్మావతి ఆధ్వర్యంలో సంఘీభావ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ పి.వి. రమణమూర్తి మనోరమ థియేటర్ వద్ద గల దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి పాదయాత్రగా వైకాపా శ్రేణులు బయలుదేరి భూపేషనగర్ మీదుగా కెప్టెన్ రామారావు జంక్షన్ చేరుకుని స్థానికంగా ఉన్న రేణుకా ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 365 కొబ్బరికాయలను కొట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు పద్మావతితో పాటు వార్డు మహిళా ప్రెసిడెంట్ రాములమ్మ, లండా రమణ, బోని దేవ, రమేష్, ప్రసాద్, జ్యోతి, నాగమణి, యాసలాపు రాజు, తాతబ్బాయి, ఎన్. శ్రీను, ఇ. అప్పారావు, నాని, రమ్య, సూర్య, రామలక్ష్మి, చిన్న దూడ అప్పారావు, గోవింద్, సత్తిబాబు, లావణ్య, వరలక్ష్మి, ఆశ, భాస్కరరావు, నీలకంఠం, పొడుగు శ్రీను, సత్తిరాజు, వెల్డర్ అప్పారావు, అధిక సంఖ్యలో మహిళలు, వైఎస్ఆర్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఈ గెలుపు మొదటి అడుగు మాత్రమే

### కర్ణాటక సీఎం కుమారస్వామి

బెంగళూరు: తాము రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసి రాష్ట్రంలోని 28 స్థానాల్లోనూ విజయం సాధిస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో మూడు లోక్‌సభ స్థానాలు, రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా ఒక్క స్థానంలో మాత్రమే విజయం సాధించగా.. మిగతా నాలుగు స్థానాల్లో కాంగ్రెస్-జేడీయూ కూటమి విజయ దుందుభి మోగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం మొదటి అడుగు మాత్రమే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసి 28 స్థానాల్లోనూ మేమే విజయం సాధిస్తాం. మంగళవారం వెల్లడైన ఎన్నికల ఫలితాలను బట్టి ప్రజల్లో మాపై ఎంతగా నమ్మకం ఉందో తెలుస్తోంది. కాంగ్రెస్-జేడీఎస్ ఎమ్మెల్యేలకు భాజపా సుమారు 30 కోట్ల రూపాయలు ఇచ్చి తమ వైపునకు తిప్పుకోవాలని ప్రయత్నించింది. కానీ, వారిని ఎన్నటికీ కొనలేరు అని వ్యాఖ్యానించారు.

నేను దేశంలోని కాంగ్రెస్ నేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే, మా జేడీఎస్ నేతలు, కార్యకర్తలకు కూడా అభినందనలు చెబుతున్నాను. జేడీఎస్-కాంగ్రెస్ కూటమిని భాజపా అపవిత్ర కూటమి అంటూ వ్యాఖ్యలు చేసింది.

## జగనన్నకు సంఘీభావంగా

## యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



జగన్ మోహన్ రెడ్డి చేపట్టినటువంటి ప్రజా సంకల్ప యాత్ర మంగళవారానికి ఏడాది పూర్తి చేసుకున్నటువంటి తరుణంలో ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి అందరం వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి సాగి నటు వంటి భారీ ర్యాలీలో పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు విజయ్ కుమార్, నగర పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు కొండ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ అనితరసాధ్యమైన టువంటి ఈ పాదయాత్రను అతను వజ్ర సంకల్పంతో ఇట్ల మంది ప్రజల వద్దకు చేరువవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో ఎటువంటి ప్రజా ప్రభుత్వంలో వాటన్నిటికీ పరిష్కార మార్గాలు ప్రజల నుండి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నటువంటి పాదయాత్ర 365 రోజులు పూర్తి చేసుకోవడం రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అభివర్ణించారు. మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసే వరకు యువజన విభాగం ఆధ్వర్యంలో మాప్రాణాలను సైతం పణంగా పెట్టి ఆయన కోసం అనునిత్యం కష్ట పడతామని కొండా రాజీవ్గాంధీ సందర్భంగా తెలిపారు.

రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మళ్లీ ప్రజల్లోకి తన సంకల్పంతో ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించి దిగ్విజయంగా శ్రీకాకుళం విజయనగరం జిల్లాల పూర్తి చేసుకుంటారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కనకాల ఈశ్వర్, నగర యువజన విభాగాల ప్రధాన కార్యదర్శి ఒక్కరు శేఖర్. వాటి యోజన అధ్యక్షులు రాజి రెడ్డి, కోరుకొండ సూర్య ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### ప్రజాసంకల్పయాత్ర 365 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా

## భారీ సంఘీభావ యాత్ర



వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 365 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సంఘీబావ పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ కుమార్, విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, విశాఖ నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి, విశాఖ పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, పార్టీ సీనయర్ నాయకుడు, వార్డు అధ్యక్షుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కడపలో ఉక్కు పరిశ్రమకు కేబినెట్ పచ్చజెండా

( మొదటి పేజీ తరువాయి )

అమరావతిః ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీకి 3 లేఖలు రాయాలని మంత్రిమండలి నిర్ణయించింది.

మొదటి లేఖ

విభజన ఒప్పందంలో భాగంగా కడపలో స్టీలు ప్లాంటు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయాలని క్యాబినెట్ తీర్మానించింది.

రెండో లేఖ

కేంద్ర హామీలు అమలు కావడం లేదని, తక్షణం వాటిని అన్నింటినీ అమలు చేయాలని ప్రధానికి మరో లేఖ రాయాలని మంత్రిమండలి నిర్ణయించింది. విభజన చట్టంలోని ఏ హామీ సంపూర్ణంగా నెరవేర్చడం లేదు, ప్రత్యేక హోదా ఇవ్వలేదు, వెనకబడిన జిల్లాలకు నిధులు నిలిపేశారు, ఏపీపై తీవ్ర నిర్లక్ష్యం, పోలవరం డీపీఆర్ ఆమోదించలేదు, తిత్లీ తుఫానుకు పైసా కూడా ఇవ్వలేదు, ఇప్పటికైనా కేంద్రం హామీలు అమలు చేయాలని డిమాండ్, కేంద్రం అభివృద్ధిని అడ్డుకోలేదు, ఏపీ భారతదేశంలో భాగం కాదా? వీటిపై లేఖ రాస్తారు.

మూడో లేఖ : తిత్లీ తుఫాన్ విషయంలో కేంద్ర వైఖరిపై కేంద్ర హోంమంత్రికి ప్రత్యేకంగా మరో లేఖ రాయాలని మంత్రిమండలి నిర్ణయించింది.

కడప ఉక్కు కర్మాగారం :

కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో కడప ఉక్కు కర్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది. 100% రాష్ట్ర ప్రభుత్వమే పెట్టుబడి వ్యయాన్ని భరించాలని నిర్ణయం.

ఈ మేరకు రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. నెలలో దీనికి పునాదిరాయి వేయాలని నిర్ణయించింది. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుగా పి.మధుసూధన్‌ను నియమించాలని నిర్ణయించింది. అవసరమైతే ఈక్విటీకి వెళ్లేలా ఆలోచన చేయాలని నిర్ణయించింది. ముందుకొచ్చే ప్రైవేటు సంస్థలతో జాయింట్ వెంచర్‌గా ముందుకెళ్లాలని భావించింది. కడప స్టీల్ ప్లాంట్ ప్రజల చిరకాల వాంఛ, ఆ ప్రాంతంలో ప్రజలకు ఉద్యోగాలు పెద్దఎత్తున రావాలని మంత్రిమండలి అభిప్రాయపడింది. విభజన ఒప్పందంలో కడపలో నెలకొల్పాల్సిన ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం వివక్షతో నిరాకరించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుంది. స్వయంగా ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని నిశ్చయించింది. ఈ దిశగా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి 100% రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య కంపెనీని నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రిమండలి స్వాగతించింది. స్పెషల్ పర్పస్ వెహికిల్ కింద ఉక్కు కర్మాగార నిర్మాణం కోసం రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారు. ఈ కార్పొరేషన్‌కు ప్రాథమిక పెట్టుబడిగా రూ. 2 కోట్లు కేటాయించింది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 12 వేల కోట్లుగా అంచనా.

మెట్రో రైలు :

విభజన చట్టంలో పేర్కొన్నట్టు కేంద్రం విశాఖ మెట్రోకు ముందుకు రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే దాని బాధ్యత తీసుకుని సత్వరం ప్రాజెక్టును చేపట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది.

విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు సబంధించిన RFP, రాయితీ ఒప్పందంపై గతంలో జారీచేసిన ఉత్తర్వులకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. RFP, రాయితీ ఒప్పందాన్ని విడుదల చేయడానికి అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుకు అనుమతి ఇస్తూ మంత్రిమండలి నిర్ణయించింది.

ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో 42.55 కిలోమీటర్ల మేర 3 కారిడార్లుగా విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది.

దొనకొండలో మెగా ఇండస్ట్రియల్ హబ్ :

ప్రకాశం జిల్లా దొనకొండలో దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి 2395.98 ఎకరాల ప్రభుత్వ భూమి ఉచితంగా కేటాయిస్తూ మంత్రిమండలి నిర్ణయం. దొనకొండ మండలం రాగమక్కపల్లి, భూమనపల్లి, రుద్రసముద్రం, ఇండ్లచెరువు గ్రామాల పరిధిలోని ఈ భూమిని దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణం కోసం ప్రకాశం జిల్లా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు అప్పగించే ప్రతిపాదనకు ఆమోదం.

ఫైబర్ నెట్‌కు రూ.3283 కోట్ల మేర ప్రభుత్వ గ్యారంటీ :

దేశానికే గొప్ప నమూనాగా నిలిచిన ఏపీ ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును 2019 జూన్ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ప్రాజెక్టు అడ్ గ్రెడేషన్, అదనపు సీపీయూ బాక్సుల ఏర్పాటు నిమిత్తం అవసరమైన రూ.3,283 కోట్లను రుణ రూపంలో సమకూర్చుకునేందుకు గాను ప్రభుత్వం గ్యారంటీగా ఉండేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

దీనికి విశాఖపట్నంలో స్టేట్ వైడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ ప్రధాన కేంద్రంగా ఉంటుంది.

బందరు పోర్టు భూసేకరణకు రూ.200 కోట్లు :

బందరు పోర్టు అభివృద్ధికి అవసరమైన భూసేకరణ నిమిత్తం రూ.200 కోట్లు విడుదల చేసేందుకు మంత్రిమండలి నిర్ణయం. మచిలీపట్నం మండలంలోని 4 గ్రామాలలో డీప్‌ల్యాండ్ పోర్ట్-పోర్ట్‌ల్యాండ్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి 2159.25 ఎకరాల భూమిని ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ కింద ఎకరం రూ.25 లక్షల ఏకరూప ధరను ఆమోదిస్తూ మంత్రిమండలి నిర్ణయం. కృష్ణాజిల్లా కలెక్టర్ సిపారసులకు అనుగుణంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

నవంబర్ 28 ఇ-భూధార్ ప్రారంభం :

నవంబర్ 28 వ తేదీన ఇ-భూధార్ ప్రారంభించాలని మంత్రిమండలి నిర్ణయించింది. అదే రోజున ఎం-భూధార్ కూడా ఆరంభించనున్నారు.

అసైన్డ్ ల్యాండ్ భూముల క్రమబద్ధీకరణ:

ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) యాక్టు 1977కు సవరణకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం. అసైన్డ్ ఇళ్ల స్థలాలలో ఐదేళ్లుగా నివసిస్తున్న వారి స్థలాలను క్రమబద్ధీకరిస్తారు.

ఈనాం భూములు :

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) ఈనాం ( Abolition and Conversion in to Ryotwari) యాక్టు-1956 సవరణకు ప్రతిపాదించిన ఆర్డినెన్స్ కు మంత్రిమండలి ఆమోదించింది.

భోగాపురం ఎయిర్ పోర్టు భూములకు

స్టాంప్ డ్యూటీ మినహాయింపు :

విజయనగరం జిల్లాలో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూముల బదిలీకి రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ మంత్రిమండలి ఆమోదం. భోగాపురం మండలంలో గూడెపువలస, కంచేరు, కవులువాడ, రావివలస, సర్వేపల్లి గ్రామాలలో 63.76ఎకరాల ప్రైవేటు భూములను ఏపిఏడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తారు.

విశాఖ ల్యాండ్ రికార్డుల

ట్యాంపరింగ్‌పై చర్యలకు కమిటీ :

విశాఖ భూముల ట్యాంపరింగ్‌కి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి నిర్ణయించింది. ల్యాండ్ రికవరీ కోసం ఒక కమిటీ వేయాలని నిర్ణయించింది. రెవెన్యూ, జీఏడీ, లా శాఖల సెక్రటరీలతో కమిటీ వేస్తారు. 30 రోజుల్లో ఈ కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. విశాఖ జిల్లాలో ల్యాండ్ రికార్డుల ట్యాంపరింగ్‌లో సిట్ సమర్పించిన ఎంక్వైరీ రిపోర్టుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ట్యాంపరింగ్‌లో వున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై మంత్రిమండలి చర్చించింది.

విశాఖపట్నం జిల్లాలో

ల్యాండ్ పూలింగ్ మార్గదర్శకాల సడలింపు :

26.జివో ఎంఎస్ నెం: 268, 269 రాటిఫికేషన్‌కు మంత్రిమండలి ఆమోదం. విశాఖపట్నం జిల్లాలో ల్యాండ్ పూలింగ్ అమలు మార్గదర్శకాల సడలింపునకు కౌన్సిల్ తీర్మానం ప్రకారం: 1) కొమ్మాది, పరదేశిపాలెం, గాజువాక ట్రై జంక్షన్ దగ్గర డెవలపర్, ఇండివిడ్యువల్ మధ్య భూమి పంపకంపై కేబినెట్ ఆమోదం. ఎకరానికి 1920: 450 చ.గ.ఉంది. ఈ రేషియోను 1970: 450 చ.గ.లుగా మోడిఫై చేయడం 2) కొమ్మాది, పరదేశపాలెం ల్యాండ్ పార్సిల్స్‌కు వుడా వద్ద డెవలప్‌మెంట్ ఎక్స్‌పెన్సెస్‌కు ఉంచుకునే భూమి 10%కు కేబినెట్ ఆమోదించింది. ఫైనల్ ఆర్డర్స్ లో ఈ రేషియో 25% కు మోడిఫై చేయడం, 3) కొమ్మాది, పరదేశిపాలెం, గాజువాక ట్రై జంక్షన్ ల్యాండ్ పార్సిల్స్‌లో డెవలప్డ్ ల్యాండ్‌ను డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, ఏపీ టిడ్కోకు స్వాధీనం చేయాలనేది మంత్రిమండలి నిర్ణయం. దీనిని ఫైనల్ ఆర్డర్స్‌లో జివిఎంసికు హ్యాండోవర్ చేయడంగా మోడిఫై చేయడం, 4) గాజువాక ట్రై జంక్షన్ వద్ద ల్యాండ్ పూలింగ్ స్కీములో అభివృద్ధి చేసిన భూమిని అఫర్డబుల్ హవుసింగ్ పర్పస్ కోసం సంబంధిత సంస్థకు 200 ఎకరాల విస్తీర్ణం స్వాధీనపరచాలనేది కేబినెట్ నిర్ణయం. దీనిని ఫైనల్ ఆర్డరులో 400ఎకరాలుగా మోడిఫై చేయడాన్ని మంత్రిమండలి ఆమోదించింది.

అర్బన్ డెవలప్‌మెంట్ :

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ-1. పట్టణాలు,నగరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018-19)కు సంబంధించి ప్రభుత్వ గ్యారంటీ ఎక్స్ పెండిచర్ రూ.3వేల కోట్లకు పరిమితం చేస్తూ మొత్తం అమౌంట్ రూ.6 వేల కోట్లకు టెండర్లు పిలవాలి. 2.సిఐపిపి ఇంటర్ సెక్టార్ నిధుల కేటాయింపులో మార్పులకు అనుమతి 3.అమృత్ గ్యాప్ ఫండింగ్ రూ.344.89కోట్లు నాన్ కాన్సిట్యూటెడ్ యుఎల్‌బిలకు (ఓవరాల్ ప్రాజెక్ట్ కాస్ట్ మించకుండా) ప్రస్తుత మొత్తం రూ.701.89కోట్లకు అదనంగా జోడించాలి. దీంతో సిఐపిపి కింద అమృత్ గ్యాప్ ఫండింగ్ మొత్తం రూ.1046.78కోట్లు అవుతుంది. 4. పార్కుల అభివృద్ధి నిధులను ప్రస్తుతం కేటాయించిన రూ.400కోట్ల నుంచి రూ.200కోట్లకు తగ్గించి ఆ మెత్తాన్ని స్మశాన వాటికకు ప్రస్తుత కేటాయింపు రూ.200కోట్ల నుంచి రూ.450కోట్లకు పెంపు. 5. అన్ని నగరపాలక సంస్థలు 110లో సైనేజెస్ అమలుకు వ్యయాన్ని రూ.1000కోట్లకు అనుమతి, 6) ఓపెన్ జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు వ్యయం రూ.36 కోట్లకు అనుమతి. రుణాలు చెల్లించేందుకు నగర పాలక సంస్థల సామర్థ్యం తగినంత లేనందున లోన్ రిపేమెంట్ పూర్తి అయ్యేవరకు ప్రతి ఏడాది బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చేయడం.

ఐటీ అండ్ ఐటీఈఎస్ సిటీ :

విశాఖపట్నం మధురవాడలో సర్వే నెంబర్లు 394, 395/పి, 396/పి, 397/పి లలో 22.19 ఎకరాల అభివృద్ధికి విశాఖపట్నం ఇండస్ట్రియల్ అండ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (విఐఈడిసివో) పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు సంబంధించి, ముంబై సిడ్కో ప్రాతిపదికన ఐటి అండ్ ఐటిఈఎస్ సిటిగా (జీవో ఎంఎస్ నెం 343) ర్యాటిఫికేషన్ ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం.

పోస్టులు-నియామకాలు:

విశాఖపట్నంలో ఎలక్ట్రికల్ ఇనస్పెక్టర్ పోస్టును డిప్యూటి ఛీఫ్ ఎలక్ట్రికల్ ఇనస్పెక్టర్ పోస్టుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రిమండలి ఆమోదం. రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాలేజికి ఒక ప్రిన్సిపాల్ పోస్టును మంజూరు చేస్తూ మంత్రిమండలి ఆమోదం.

భాషా పండితులు/ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించడానికి మంత్రిమండలి ఆమోదం. దీనివల్ల 12,827 మంది ఉపాధ్యాయులు ప్రయోజనం పొందుతారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు 250 మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం. ఫిజికల్ ఎడ్యుకేషన్, క్రాఫ్ట్, డ్రాయింగ్, మ్యూజిక్ వంటి టీచర్ పోస్టులను అవుట్ సోర్సింగ్‌కు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని మంత్రిమండలి అభిప్రాయపడింది.

ఇటువంటి సేవలను అవుట్ సోర్సింగ్‌కు ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందుతుందని, దీనిపై అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని మంత్రిమండలి పేర్కొంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో కొత్తగా మంజూరైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సిబ్బంది మంజూరు చేయడంతో పాటు రికరింగ్, నాన్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ మంజూరు చేస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

బ్రాండిక్స్‌కు లీజు విధానంలో భూ కేటాయింపు :

విశాఖపట్నంలోని బ్రాండిక్స్ ఇండియా అప్పారెల్ సిటీకి కేటాయించిన 44.217 ఎకరాల భూమిని డి-నోటిఫై చేయాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం. ఈ భూమిని మరెవ్వరికీ విక్రయించకుండా లీజు ప్రాతిపదికన ఇవ్వడానికి అవకాశం ఇస్తూ అనుబంధ ఒప్పందం చేసుకోవడానికి వీలుగా డీ నోటిఫై చేస్తారు. ఈ క్లస్టర్ మొత్తాన్ని గార్మెంట్స్‌కే ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రిమండలి ఆదేశించింది.

ఎన్ఐఎంజ్ ఏర్పాటుకు భూసేకరణ :

నేషనల్ ఇన్వెస్టుమెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ (ఎఐఎంజ్) ఏర్పాటు నిమిత్తం ప్రకాశం జిల్లాలోని 6 గ్రామాలలో 12,5707.52 ఎకరాల మేర భూసేకరణకు వెళ్లేందుకు apiicకి అనుమతి ఇస్తూ మంత్రిమండలి నిర్ణయం. భారత ప్రభుత్వ సూచన మేరకు నిమ్జ్ ఏర్పాటుకు సంబంధించి 14,346 ఎకరాల భూమిని అభివృద్ధి చేయడానికి అవసరమైన బృహత్తర ప్రణాళిక, ఆకృతుల రూపకల్పనకు ఒక కన్సల్టెంటును RFP విధానంలో ఎంపిక చేయాలని మంత్రిమండలి ఆమోదించింది. ఈ జోన్ ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర వాటా ఎంతో తెలుసుకుని తదనుగుణంగా డీపీఆర్ రూపొందించి సమర్పించాలని మంత్రిమండలి నిర్ణయించింది.

# ఓల్డేజ్ హోం సందర్శించిన జిల్లా కలెక్టర్

## స్వాగతం పలికిన మంత్రి మల్లాడి



యానాం: వృద్ధులకు చిన్నారులకు ఆదర్శ ప్రాయంగా ఉన్న ఓల్డేజ్ హోంను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్ర సందర్శించగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఓల్డేజ్ హోం కార్యదర్శి పి. గంగయ్యలు పూలమాలలు, పూల బోకేలతో స్వాగతం పలికారు మంగళవారం సాయంత్రం స్థానిక ఓల్డేజ్ హోం వద్ద జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు మాంత్రి మల్లాడి స్వాగతంపలికి ఓల్డేజ్ హోం యొక్క పుట్టుపూర్వత్వాలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వృద్ధులను అనాధ చిన్నారులకు కల్పిస్తున్న అన్ని సదుపాయాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఓల్డేజ్ హోం ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవలను వివరించారు.

యానాం పరిసర ప్రాంతాలను పరిశుభ్రత కార్యక్రమం చేస్తున్న కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓల్డేజ్ హోంలో ద్వారా చేస్తున్న 23 సేవా కార్యక్రమాలను కలెక్టర్‌కు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రి మల్లాడి యానాంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు జిల్లా కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వ రరావు, చేకూరి రామారావు, ఓల్డేజ్ హోం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం: ఐలాండ్ భూములలో కోట్లాది రూపాయలతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు మంగళవారం ఉదయం ఐలాండ్ భూములు నెంబర్ 3లో రూ. 6.50 కోట్లతో జరగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించి త్వరతగతిన పనులు పూర్తిచేయాలని ప్రజాపనులశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం సావిత్రినగర్‌లోని పలు అభివృద్ధి పనులూ పరిశీలించారు. ఈయన వెంట ప్రజాపనుల శాఖ జెఇలు ఎంవై హుసేన్, వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కాలిపోయిన కుటుంబ సభ్యులకు

## రోటరీ క్లబ్ వారు ఆర్ధిక సహాయము



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం రోటరీ క్లబ్ వారు ఇటీవల బెండపూడి గ్రామంలో ప్రమాదవసాత్తు ఇల్లు కోల్పోయిన నూతికట్టు.రాముకు రోటరీ క్లబ్ తరపున రూ.4,500/- నగదు మరియు దుప్పట్లు, బట్టలు, స్టీల్ కంచాలు వగైరా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రవి మాష్టారు, డా.శ్రీకాంత్, గంటసాల.వెంకట్,వేణు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సంబరాలలో తగిన జాగ్రత్తలు తీసుకోండి

- ఎస్ఐ కృష్ణభగవాన్

పెద్దాపురం: దీపావళి సందర్భంగా టపాసులు కాల్చు సమయంలో కుటుంబ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దాపురం ఎస్ఐ కృష్ణభగవన్ కోరారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, విషయంలోను ధరించే దుస్తులు విషయంలోను, టపాసులు కాల్చే సమయంలోను నిర్లక్ష్యంగా వ్యవహరించకుండ ఉండాలని కోరారు. పట్టణానికి దూరంగా విశాలమైన ప్రదేశంలో దుకాణాలకు అనుమతిఇచ్చామని ఏ విధమైన ప్రమాదాలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీపావళి పర్వదినాన్ని ప్రజలు క్షేమంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## చంద్రన్నబీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం: భీమిలి డివిజన్ 25వ వార్డు నమ్మివానిపేట లో మృతి చెందిన బర్ల వెంకట గంగులి అప్పలనారాయణ భార్య బర్ల సూరప్పయ్యమ్మకు చంద్రన్నభీమా పరిహారం రూ. 2లక్షల 30వేలు కాగా తక్షణ సహాయం ఐదు వెల రూపాయలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు పంపిణి చేశారు ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు బర్ల రాయులు, నమ్మి శ్రీరాం,సురేష్, టీడీపీ నాయకులు పెంటపిల్లి యోగీశ్వర్రావు,మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, ఊళ్ళ దుర్గారావు, భీమామిత్ర పోతిన వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర

## సంవత్సరం పూర్తయిన సందర్భంగా వైసీపీ శ్రేణులు సంబరాలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా అన్నవరం వైఎస్ఆర్ సిపి నాయకులు మరియు కార్యకర్తలు శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన ఆరోగ్యం తొందరగా కుదుట పడాలని సత్యదేవున్ని ప్రార్థిస్తూ ప్రజా సంకల్ప యాత్ర మరలా దిగ్విజయంగా ప్రారంభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ సీపీ టౌన్ అధ్యక్షులు రాయవరపు. భాస్కరరావు, తాడి.సత్యనారాయణ, శెట్టిబత్తుల. కుమారరాజా కొండపల్లి.అప్పారావు, బీఎస్వీ. ప్రసాద్, సరమర్ల.మోషేరావు, దడాల.సతీష్, తాటిపాక.కృష్ణ, పలివెల.కొండలరావు, అమలాపురం. సత్తిబాబు, బొబ్బిలి.వెంకన్న బాబు, గణేశుల.బాబ్జీ, బండారు.అర్జున్ రావు, వాడపల్లి. వీర బాబు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న రాజ్యం రావడమే జగనన్న ధ్యేయం

- దవులూరి



పెద్దాపురం: జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి అయ్యిందని రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావడమే జగనన్న ధ్యేయమని పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. పాదయాత్ర ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా స్థానిక వైభవ్ వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ తలపెట్టిన పాదయాత్ర నిరాటంకంగా, విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. జగన్ పాదయాత్ర ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఆయనతో పాదయాత్రలో పాల్గొన్న మేడిశెట్టి బుజ్జి అనే కార్యకర్తని ఈ సందర్భంగా ఆయన పూలమాలలతో సత్కరించారు.

ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ జగనన్నతో పాదయాత్రలో పాల్గొనడం ఒక మరువరాని అనుభవం అన్నారు. ఈ సమావేశంలో జి దొరబాబు, జాన్‌మేజసీ, తాటికొండ అచ్చిరాజు, మోరంపూడి రంగ, దేవులూరి సుబ్బారావు, భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 21 నుండి 24



భీమునిపట్నం: భీమిలి మత్యకారుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించు నున్నట్టు గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను మానవవనరుల శాఖామంత్రి గంటా. శ్రీనివాస రావు చేతులమీదుగా ఎం.వి.పిలో ఉన్న మంత్రి ఇంటివద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా. నూకరాజు, అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి అప్పారావు, బర్రి కొండ, మట్టాకొండ, కె.ఎఫ్. రాజు, అల్లిపిల్లిశ్రీను, వాసు పల్లి దాసు, పైడిపల్లి నర్సింగరావు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, ప్రభుత్వం నుంచే కాకుండా తన స్వంత నిధులతో కూడా ఆర్థిక సహాయం చేసి పేదలను ఆదుకుంటున్నారు. విశాఖదక్షిణం 25వ వార్డు, ఎంవిడిఎం పాఠశాల ఎదురుగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న 15, 21, 22, 25, 31 వార్డులకు చెందిన 8 మందికి రూ. 18 లక్షల రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులను, ఎల్ఒసి లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే తమకు ఫోన్ చేసి వివరాలు తెలియచేయాలన్నారు. వైద్యం, మందులు అన్ని ఖర్చులు తామే చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, తిత్తి సాయిబలరాం, దొకర సిఎం రమణ, యర్రబెల్లి ప్రభాకరరావు, గుంపిన అప్పలరాజు, చింతకాయల వాసు, జప్రుల్లా, బంగారు రవిశంకర్, సింహాద్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షా 57 వేల క్లైమ్స్‌ను నెలాఖరుకల్లా డిస్పోజ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అందిన లక్షా 57 వేల 120 క్లైమ్‌లను ఈ నెలాఖరుకల్లా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ఇఆర్‌ఒలను, ఎఇఆర్‌ఒలను, ఇడిటిలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇఆర్‌ఒలను, ఎఇఆర్‌ఒలనును ఇడిటిలతో సమావేశమై 2019 ఓటర్ల జాబితా సవరణ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2019 జనవరి 3న సప్లమెంటరీ జాబితాను, 4న తుది జాబితాను ముద్రించాల్సి ఉందన్నారు. ఈ లోపు అందిన క్లైమ్స్‌ను అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా నుండి పేర్ల తొలగింపు ప్రక్రియను నియమ నిబంధనలమేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఇఆర్‌ఒలు తనిఖీ తరువాతే ఓటర్ల జాబితాను నుండి పేర్ల తొలగింపు ఉత్తర్వులు జారీచేయాలన్నారు. తొలిగించే పేర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందచేయాలని సూచించారు. ఫిజికల్‌గా అందిన 63 వేల 665 క్లైమ్స్‌ల ఇఆర్ఒ నెట్‌లో త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా పార్టు నెంబర్ కేటాయించాలన్నారు. రెండు క్వార్టర్లుతో విడుదలచేసిన నిధులు వెంటనే వెచ్చించాలన్నారు. అదే విధంగా ఫార్మ్ 9, 10, 11 మరియు 11ఎల ను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందచేయాలన్నారు.

అందరికీ ఆమోదయోగ్యమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని, విమర్శలకు తావులేకుండా చూడాలని, డ్లూప్లికేట్ ఓటర్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఇపి రేషియే, జండర్ రేషియోలను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఓటర్ల నివాశిత ప్రాంతాలకు రెండు కిమి దూరం మించకుండా పోలింగ్ స్టేషన్లు ఉండేలా చూడాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి ముందస్తు అనుమతితో మాత్రమే సెలవును వినియోగించు కోవాలని, అందుకు తగ్గట్టుగా ఆదేశాలు జారీచేయాలని అధికారలను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ -2 ఎ.శిరి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఇఆర్‌ఒలను, ఎఇఆర్‌ఒలను ఇడిటి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భీమిలి ఉత్సవం జరిపించడం రాజకీయ లబ్ధికోసమే



భీమునిపట్నం : ఈ నెల 10,11 తేదీలలో భీమిలి ఉత్సవాలు గంటా.శ్రీనివాసరావు జరిపించడం రాజకీయ లబ్ధి కోసమేననీ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ అన్నారు. స్థానిక గల్లీమూలకుద్దులో జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో భీమునిపట్నంకు చరిత్రలో ఒక ప్రత్యేక స్థానముంది. 150 సంవత్సరాలు పూర్తి అయిందని భారతదేశంలో 2వ పురపాలక సంఘం, ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి మునిసిపాలిటీగా భీమిలి ప్రసిద్ధిగాంచిందని. ఇప్పటికే బౌద్ధారామాలు, రాణి బంగ్లా, గాలిమేడ, వేయిగుమ్మాల బంగ్లా కాలంలో కొట్టు కెళ్లిపోయాయని. ఇంతటి ఘన చరిత్ర కలిగిన భీమిలి మునిసిపాలిటీ అప్పుడు 150వ వసంతంలోకి అడుగిడినప్పుడు బీచ్ రోడ్డులో ఒక ప్రత్యేక పైలాన్ను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారని. ఇప్పుడు భీమిలిని జీవిఎంసీలో విలీనం చేసాక భీమిలి ప్రత్యేకత ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. విశాఖ ఉత్సవాలు నిర్వహిస్తున్నప్పుడు భీమిలి ఉత్సవాలు దేనికో తెలియడం లేదని ఇది కేవలం రాజకీయ లబ్దికోసమే అని అన్నారు. చరిత్రకు సంబందించిన ఉత్సవాలు అయితే అన్ని పక్షాల అభిప్రాయాలు తీసుకుని ఏర్పాట్లు చేయాలి తప్ప మంత్రి గంటా చెప్పారు మేము చేస్తున్నామని అనడం ఎంతవరకు సమజసం మని అన్నారు. పరీక్షలు సమీపంలో ఉత్సవ ఎవరికోసం మని అన్నారు

ఈ ఉత్సవాలు భీమిలి ఉత్సవాలు అనే కన్నా టీడీపీ ఉత్సవాలు అంటే బాగుంటుంది. చారిత్రిక భీమిలిని పరిరక్షించాలి అనే కోణంలో మంత్రి గంటా ఆలోచన చేసి ఉత్సవాలు నిర్వహిస్తే బాగుండేదని. ఉన్న చరిత్రను చెరిపేసి ఉత్సవాలు పేరుతో ప్రజలకు చెవిలో పువ్వులు పెట్టటం తప్ప చేతనైతే భీమిలి మునిసిపాలిటీని పునం ప్రతిష్ట చేయాలని అన్నారు. ఈ ప్రాంతంలో జనసేన గెలవటం ద్వారా భీమిలి మునిసిపాలిటీ విలీనాన్ని అడ్డుకుంటామని.

ప్రజలు కోరుకునే విధంగా చరిత్రను తిరిగి స్థాపిస్తామని. విలీనం వల్ల భీమిలి అబివృద్ధి ఆగిపోయిందని . ఉత్సవ రాజకీయాలు వల్ల ఉపయోగం ఉండదని ఉత్సవాలు అంటే కుటుంబ సభ్యులుతో కలిసి చూడాలని అనుకోవాలే తప్ప, పరీక్షల సమయంలో ఇలాంటి ఉత్సవాలు జరపాలని చూడడం చాల విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కార్యకర్తలు హరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం



భీమునిపట్నం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ, ప్రధాన కార్యాలయంలో జరిగింది. మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోరాడ నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల అభివృద్ధి కోసం చర్చించారు. ఇటీవల మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, ఎ.పి రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి సి.హెచ్ ఆదినారాయణ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతిపాదన చేయడం జరిగింది. రూ.1.90లక్షలతో భీమిలి మార్కెట్ యార్డు ప్రధాన కార్యాలయంలో ఎర్తుఫిల్లింగ్ ప్రహారీగోడ, ఇంటర్నల్ రోడ్లు, కవర్డ్ ఆక్షన్ ప్లాట్ ఫారం నిర్మించుటకు, పద్మనాభం మార్కెట్ యార్డు నందు రూ.135లక్షలతో ప్రహారీగోడ, ఇంటర్నల్ రోడ్లు, రెండు గోదాములు నిర్మించడానికి, అదేవిధంగా భీమిలి, ఆనందపురం, పద్మనాభం రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ఎరువులు, విత్తనాలు అమ్మకాలు, రైతులకు అందుబాటులో రైతు బజారులు నిర్మించడానికి, భీమిలి మార్కెట్ యార్డులో రూ.18లక్షలతో ప్రహారీగోడ నిర్మాణంనకు, సబ్ మార్కెట్ యార్డు పద్మనాభం నందు రూ.8.25 లక్షలతో టెండర్ ప్రక్రియ ప్రారంభం అయినట్లు ప్రతిపాదనలను వ్యవసాయ మార్కెట్ సంచాలకులు కు పంపుటకు తీర్మానం జరిగింది. అనంతరం ఈ కార్యాలయంలో కార్యదర్శిగా విదులు నిర్వహించిన బి.చక్రపాణి పదోన్నతిపై కొత్తవలస బదిలి అయ్యారు ఆయనను అద్యక్షులు ఉపాద్యక్షులు మరియు మెంబెర్స్ ఘనంగా సన్మానించారు.నూతన కార్యదర్శిగా జి.నిరీక్షణరావు బాద్యతలు స్వీకరించారు ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, సూపర్ వైజర్ ఎం. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన లక్ష చండీయాగం, అతిరుద్రం



పెందుర్తి : హిందూ సనాతన సాంప్రదాయాన్ని నిలబెట్టడంలోను, ధర్మసంబంధమైన, శాస్త్ర సంబంధమైన, వేదాంత విచారణతోపాటు కర్మకాండలను కూడా జరిపించుటలో స్థానిక శ్రీ శారదా పీఠం ఎప్పుడూ ముంటుందని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. మంగళవారం శారదా పీఠ ప్రాంగణంలో అమ్మవారి దివ్య ఆశీస్సులు కోరుతూ నిర్వహిస్తున్న లక్ష చండీయాగం, అతిరుద్రం నిర్విఘ్నంగా, అతి వైభవంగా పరిసమాప్తి గావించబడింది. ఈ సందర్భంగా శ్రీచరణులు మాట్లాడుతూ బాలస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ సుబ్బరామిరెడ్డి సహాయ సహకారాలతో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఈ యాగం సుమారు 300 మంది రుత్విక్కులు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యాగాన్ని వరుసగా 12 సంవత్సరముల పాటు నిర్వహించడమంటే మాటలు కాదు. ఇందుకు తనకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. నాడు శంకరాచార్యులు స్థాపించిన పీఠాలలో యజ్ఞయాగాదులు, మహాక్రతువులు చేయడంలో శ్రీ శారదాపీఠం ఎప్పుడూ ముందుంటుందని, సకల జనులకు శాస్త్ర సంబంధం వివరణలిస్తూ సాంప్రదాయంతో నడుస్తున్న పీఠం శారదాపీఠమని మహాస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తి అయినది అంటే నమ్మశక్యంగా లేదని ఇంతకాలం మహాస్వామి ఆశీస్సులతో ఇటువంటి మహాక్రతువులు ఎన్నో శుభంగా పూర్తి చేసుకున్నామని, ఈ సంవత్సరం కూడా పండితులు ఎంతో నియమనిష్టలతో ఈ యాగాన్ని నిర్వహించడం జరిగిందని, తనతోపాటు తన వారసులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం ట్రస్టీలు డి. నరసింహారెడ్డి, ఎన్. సుబ్బారావు, ఆర్. శ్రీనివాస్‌తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.















● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com